ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

జనవరి 11, 2009

కథా నిలయం
శ్రీకాకుళం
39278

క్యూబా విప్లవం అర్ధ శతాబ్ది ఉత్తేజం

హ్యాపీ బర్త్‌డే

(2009 జనవరి-11 నుంచి
2009 జనవరి-17 వరకు)

నక్షత్ర
1సం॥, జనవరి-17
ఆశాభారతి-ప్రసాద్
హైదరాబాద్

బి. అభిహాస్
5సం॥, జనవరి-14
విజయలక్ష్మి-సుబ్బు
మహబూబ్‌నగర్

సాయి నిఖిలేష్
1సం॥, జనవరి-12
వినోద-లక్ష్మణ్

ఎం. నిషాంత్ కిరణ్
2సం॥, జనవరి-15
అలివేలుమంగమ్మ-వెంకటప్ప
దామగిద్ద-మ॥నగర్

షణ్ముక్
1సం॥, జనవరి-2008
శ్యామల-శంకర్
నల్లకుంట-హైదరాబాద్

ఆసిమ్
1సం॥, జనవరి-13
సల్మా-రియాజ్
నెల్లూరు

ఖతిజా
2సం॥, జనవరి-15
హబీబున్నిసా-దస్తగిరి
నెల్లూరు

డి. చక్రపాణి
1సం॥, జనవరి-2008
లలిత-నర్సింహులు
చౌదర్‌పల్లి-మ॥నగర్

సాయిశ్యామ్
1సం॥, జనవరి-11
సూర్యకళ-శ్రీను
కొత్తవలస-విజయనగరం

బి. నవీన్‌కుమార్
10సం॥, జనవరి-13
జయమ్మ-బతులదాస్
బంగారిగడ్డ-నల్లగొండ

బి. నిఖిత
9సం॥, జనవరి-2000
జ్యోతికల్పన-శ్రీనివాస్
తాడేపల్లి-గుంటూరు

ఆర్. సెహ్వాంత్‌రెడ్డి
10సం॥, జనవరి-17
లత-వెంకట్‌రెడ్డి
రామంతపూర్-హైదరాబాద్

బి. నవీన
7సం॥, జనవరి-2002
జ్యోతికల్పన-శ్రీనివాస్
తాడేపల్లి-గుంటూరు

ఎస్.డి.జాస్మిన్
4సం॥, జనవరి-13
తస్లీన్-జావేద్
ఖమ్మం

కె. స్వీటీ
3సం॥, జనవరి-15
నాగమణి-కృష్ణయ్య
దుబ్బకాలువ-నల్లగొండ

ఎ. స్ఫూర్తి
3సం॥, జనవరి-13
రమాదేవి-మల్యాద్రి
సత్యనారాయణపురం-ఒంగోలు

నేహాయాదవ్
1సం॥, జనవరి-16
మంజుశ్రీ-శ్రీరామ్‌యాదవ్
గార్ల-ఖమ్మం

పి. పూజిత
4సం॥, జనవరి-14
నాగకుమారి-హరేరామ్
పెనుమంట్ర-ప॥గో

పి. సంజీవని
2సం॥, జనవరి-12
సాయిమల్లిక-రాజేష్
కృష్ణలంక-విజయవాడ

పి. అమూల్య
8సం॥, జనవరి-15
లలిత-శ్రీనివాస్‌గౌడ్
అశోక్‌నగర్-గోదావరిఖని

జి. దీపిక రాణి
5సం॥, జనవరి-2004
ప్రేమేశ్వరి-శివచరణ్
జియాగూడ-హైదరాబాద్

బి.దెబొర త్రిసోలైట్
జనవరి-17
ఎసైర్‌రాణి-పీటర్
జియాగూడ-హైదరాబాద్

ఎ. వెంకటశివమూర్తి
4సం॥, జనవరి-17
సంతోషికుమారి-సత్యనాగరాజు
రాజీవ్‌నగర్‌కాలనీ-విజయనగరం

మనలో మాట

అమ్మో... సంక్రాంతి!



సంక్రాంతి.... తెలుగువాళ్లందరికీ పెద్దపండగ.... వ్యవసాయ ప్రధానమైన పండగ. రైతులకు పంటలు ఇంటికొచ్చే పండగ... ముగ్గులు, గొబ్బెమ్మలు, పతంగులు, గంగిరెద్దులు. పండగకు కొద్ది రోజుల ముందు నుండే సందడి. మనుషులకే కాదు పశువులకూ ఇది పెద్ద పండగే. వాటికి అభ్యంగన స్నానాలు, అలంకరణలు, పూజలు. ఇందులో కొన్ని సంబరాలు అంతరించి పోతున్నాయి. అయినా ప్రాముఖ్యత తగ్గని పండగ సంక్రాంతి. పట్టణాల కంటే పల్లెసీమల్లోనే ఈ పండగను చూడాలి. అందుకే సంక్రాంతి వచ్చిందంటే చాలు సగం హైదరాబాదు ఖాళీ. భాగ్యనగరం నుండి బయల్దేరే బస్సులు, రైళ్లు కిటకిటలాడిపోతాయి. ఎంతో ముందుగా మేల్కొంటే తప్ప టికెట్లు దొరకవు. తొడతొక్కిడిగా ఉంటే రాజధాని రోడ్లు ఓ నాలుగు రోజుల పాటు వెలవెలబోతాయి. వాహన చోదకులకు అదో ఆటవిడుపు. అదీ సంక్రాంతి తడాఖా.

ఇంతటి పండగకు చంద్రుడికి మచ్చలాగా ఈ రోజులు మంచివి కావన్న అపోహ. కొన్ని ప్రాంతాల్లో ఇది బలీయంగా ఉంది. ఈ రోజుల్లో పెళ్లిళ్లు ఉండవు. పెళ్లికి సంబంధించి కానీ, క్రయ విక్రయాలకు సంబంధించి గానీ మాటామంతికి కూడా ఇష్టపడరు. బహుశా అందుకేనేమో కేసిఆర్ కూడా రానున్న ఎన్నికలపై మాటముచ్చటకు ఇప్పుడు సిద్ధపడలేదు. తేనీటితో సరిపెట్టారు. ఆపై మాటలన్నీ సంక్రాంతి తర్వాతేనని తేల్చేశారు. ఇక అధికార పార్టీలో అదోరకం సందడి. జడ్‌పిటీసి ఎన్నికల ఫలితంగా ఇద్దరు మంత్రులకు ఆకస్మిక పదవీ వియోగం. ఇది పెద్ద ప్రమాదానికి ముందు వచ్చే చిన్న కుదుపని మనకి ఇప్పుడుగానీ అర్థం కాలేదు. మంత్రుల రాజీనామాల వివాదం సద్దుమణగక ముందే సత్యం కుంభకోణం బద్దలైంది. సత్యాన్ని తిరగేస్తే మైటాస్. వైఎస్ సర్కార్‌నే తిరగేసే యమభటుడిలా అది ముందుకొచ్చింది. అనుభవం లేని, నిపుణులు లేని ఈ కంపెనీకి జలయజ్ఞం పేర వేల కోట్ల పనులను నైవేద్యంగా సమర్పించారు. హైదరాబాదు మెట్రో రైలు ప్రాజెక్టును దాన్నెత్తిన పెట్టారు. మైటాస్‌కు అంత సీన్ లేదని చెప్పినందుకు మెట్రో పితామహుడు శ్రీధరన్‌పై పరువు నష్టం కేసు పెడ్తానంటూ రంకెలేశారు. శ్రీధరన్ పరువు తీద్దామనుకొంటుంటే సర్కార్ పరువు కాస్త పోలవరం పాలయింది.

ప్రతిష్ఠాత్మక జలయజ్ఞం ఎలా పూర్తవుతుంది? దీనికి సమాధానం ఇప్పుడెవరి వద్దా లేదు. వందల వేల ఎకరాలను సత్యం, మైటాస్ కంపెనీలకు అప్పనంగా ధారాదత్తం చేసిన సర్కార్‌కు ఇప్పుడు పాలుపోవడం లేదు. సంక్రాంతికి ముందు రోజులు మరీ ఇంత దరిద్రంగా ఉంటాయని తెలిస్తే ముందే వైఎస్ ఏదైనా శాంతి జరిపేవారేమో. ఈ సంక్రాంతి వైఎస్ పాలిట మాత్రం సింహస్వప్నంగా పరిణమించింది. ✠

ఈ సంచికలో....

ఫ్లాష్	...	2
విజ్ఞాన వీచిక	...	3
మంచి పుస్తకం	...	8
సినిమా కబుర్లు	...	9
రుచి	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
క్రైమ్ కథ	...	18
మనసా తెలుసా	...	19
సలహాలు	...	22
కవిత్వమ్	...	23
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

ఆరోగ్యం ...4
గాటు పెట్టకుండా సైనస్ చికిత్స

కథ ... 6
సీత చచ్చిపోయింది

క్యాంపస్ చాట్... 10
స్మార్ట్

చూద్దామా ... 20
చైనాలో ఒక రోజు

కథ నిలయం శ్రీకాకుళం



డైరీ గురించి చక్కగా వివరించారు

2008 డిసెంబర్ 28 నాటి స్నేహలో అట్టమీది కథ 'బ్రతుకు దారం హృదయ ద్వారం' బాగుంది. ఇందులో డైరీ విశిష్టతను, ప్రతిరోజూ డైరీ రాస్తే మనకు కలిగే ఉపయోగాలను, ఆనందింపచేసే మరపురాని మధుర క్షణాలను ... ఇంకా ఎన్నో....ఎన్నెన్నో... చక్కగా వివరించారు. నేడు మనిషిలో బంధాలు, అనుబంధాలు, వావి వరుసలు, ఆప్యాయతానురాగాలు రోజురోజుకు తగ్గుతున్న తరుణంలో 'విధ్వంసం' కథలో ఉద్యోగరీత్యా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొరకు చేరుకున్న దొరగారి పాత్రను, పోతడు పాత్రను రచయిత సరిదే నాగేశ్వరరావు చాలా చక్కగా రాశారు. ప్రతివారం ప్రచురిస్తున్న కవిత్వమ్ పేజీ మరియు ఆరోగ్యం పేజీలు బాగుంటున్నాయి. ఇకనుండి స్నేహలో ప్రచురిస్తున్న కథా రచయి(త్రు)తల అడ్రసు కూడా ప్రచురిస్తే బాగుంటుంది.

కొప్పుల కాశీవిశ్వేశ్వరరావు,
వేద వేద్య సూర్యవంశీధర్,
విశాఖపట్నం.

మరుగుజ్జుల కష్టాలను కళ్లకు కట్టారు

మరుగుజ్జుల గురించి సమ్‌థింగ్ స్పెషల్‌లో 'చిన్ని ప్రపంచంలో ఎన్ని ఆటుపోట్లో' లో చక్కగా వివరించారు. మన స్నేహలో ఈ అంశం చదివే వరకు ఇంతమంది మరుగుజ్జులున్నారని ఎవరికీ తెలియకపోవచ్చు. శరీరం చిన్నదైనా మనసు పెద్దదే అంటూ వారి ఆలోచనా సరళి, ప్రయాణంలోనూ ఇరుగు పొరుగు వారితో వెక్కిరింపులు, వేధింపులు. అలాగే మరుగుజ్జు సంఘం గురించి వారి డిమాండ్ల గురించి విశ్లేషించిన తీరు ఆకట్టుకుంది. అలాగే అద్భుత ద్వీపం చలన చిత్రం వివరాలు, రూపొందించటంలో ఎదురైన పరిస్థితులను కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ కథనిక చదివిన తర్వాత ఎటువంటి వారిలోనైనా మరుగుజ్జులంటే వివరీతమైన సానుభూతి కలుగకమానదు.

యర్రమోతు ధర్మరాజు,
ధవళేశ్వరం.

పాలకుల గుండెల్లో గునపం

'ఖడ్గసృష్టి' కవిత మొదట సిపిఎం పత్రికలో డిసెంబర్ 1965 లో ప్రింటయింది. జనశక్తి పత్రికకు నేను పేపర్ బాయ్‌గా ఉచితంగా పని చేసేవాడిని. ఆ రోజుల్లో విశాలాంధ్ర విజ్ఞాన సమితి మంచిపుస్తకాలు తీసుకుని వచ్చేది. గోర్కీ రచన 'అమ్మ' నవల కోసం ముందుగా బుక్ చేసుకోవలసి ఉండేది. మరల మీరు 'ఖడ్గసృష్టి' పుస్తక పరిచయం చేసినందుకు ధన్యవాదాలు. 'ఎంతకని సహిస్తావు!' కవిత నేడు జరుగుతున్న పరిణామాలకు అద్దం పట్టింది. ఇది స్త్రీల సమస్య మాత్రమే కాదు. సామాజిక సమస్య. ఈ కవికి అభినందనలు. భాష, భావ వ్యక్తీకరణకు ప్రతిరూపమే డైరీ. బ్రతుకు దారం - హృదయద్వారం కవర్ స్టోరీ చాలా బాగుంది.

టి. శ్రీరామమూర్తి.

వాస్తవాలు చెప్పిన 'టెన్షన్'

'టెన్షన్... టెన్షన్' అంటూ నాయకుల టెన్షన్ని, జర్నలిస్టుల టెన్షన్ని, పత్రికల టెన్షన్ని, వ్యాపారుల టెన్షన్ని ఇంకా ఎన్నికల టెన్షన్ని అంటూ వాస్తవాలను తెలియ జేశారు. విజ్ఞాన వీచికలో 'ముఖమే మారిపోయె' అంటూ వైద్యరంగం గురించి నిత్యం కొత్త పుంతలు తొక్కుతూ సరికొత్త విజయాలను నమోదు చేసుకుంటోందనటంలో అతిశయోక్తిలేదు. ఈ శీర్షికలో చెప్పిన విషయాలన్నీ చదివి ఎంతో ఆశ్చర్యానికి లోనయ్యాం. దీనిలోని విషయాలను వివరించిన తీరు బాగుంది. అట్టమీది కథ 'బ్రతుకు దారం - హృదయ ద్వారం' అంటూ డైరీ అనేది ఎంత చిన్నమాటైనా, అందులో ఎన్నెన్నో భావాలో, ఎన్నెన్నో బాసలో అంటూ డైరీ ఎలా రాయాలి, ఎలా మొదలు పెట్టాలి? అన్న అంశాలను... అసలు ఎందుకు రాయాలి అని సత్యాలను తెలియజేసిన తీరు బాగుంది. ఓ మంచి పుస్తకంలో మహాకవి మలిముద్ర ఖడ్గసృష్టి అని, శ్రీ శ్రీ గురించి మాకు తెలియని విషయాలెన్నో వివరించినందుకు ధన్యవాదాలు. చక్కని శైలిలో తెర గారు సమీక్షను కొనసాగించారు.

కర్రా వరప్రసాద్,
యలమర్రు.

చూడ చక్కని మంచు హోటల్

స్నేహలో ప్రచురించిన అట్టమీదికథలో డైరీ ఆవశ్యకతను వివరించారు. ప్రతిమనిషికి డైరీ చాలా అవసరం. మనం ఇతరులతో చెప్పుకోలేని ఎన్నో విషయాలు డైరీలో రాసుకోవచ్చు. మన జీవితంలో మరచిపోలేని జ్ఞాపకాలు గుర్తుకొచ్చినప్పుడల్లా, చదివి ఆనందిస్తాము. డైరీ విషయాలు చిరకాలం గుర్తుండిపోయేలా ఉన్నాయి. అంజనగారికి ధన్యవాదాలు.

2008 రౌండప్‌లో పెద్ద హీరోల కంటే చిన్నహీరోలకే ఎక్కువ



ప్రాధాన్యత ఉంది. చిన్న నిర్మాతలు తీస్తున్న సినిమాలపట్ల ప్రజల్లో మంచి స్పందన కనిపిస్తోంది. చిన్న చిన్న కామెడీ హీరోలతో చేస్తున్న సినిమాలు, సెంటిమెంట్‌తో, కుటుంబంతో అందరూ చూడదగినవి. ఇకపోతే దాసరి, రామానాయుడు, రాఘవేంద్రరావు, ఆర్ బి చౌదరి సినిమాలు ఇలా ఎంతోమంది సీనియర్ నిర్మాతలు ఈ చిన్న చిత్రాల గురించి ఆలోచించాల్సిన విషయమే. ఆరోగ్యంద్వారా రేబిస్‌వైరస్‌కు గల కారణాలను డాక్టర్ చంద్రశేఖర్ గారు తెలియజేశారు. వారికి మా కృతజ్ఞతలు. సినిమాకబుర్లలో సాహసంలోనే సంతోషం ఉందని మరోసారి గుర్తుకుతెచ్చారు. సినిమా ఫోటోగ్రాఫర్‌గా చాలా చక్కటి వినోదాత్మక సినిమాలు చేసారు. ఈ మధ్య సూపర్ హిట్ చిత్రాలకి, ఫోటో గ్రాఫర్‌గా చేసిన పి.జి విందాకి శుభాభినందనలు. 'మంచు హోటల్‌'లో మంచుతో తయారు చేసిన గదులు, అక్కడవున్న పరికరాలు చూడచక్కగా ఉన్నాయి. ఇంతచక్కని విషయాలను తెలియజేసినందుకు అభినందనలు.

అనుపోజు
సంతోషి9నాగరాజు రాజీవ్‌నగర్
కాలనీ, విజయనగరం.

విజ్ఞాన వేదిక

జీవులు ఆవిర్భవించిన తర్వాత వాటిలో బాగా అభివృద్ధి చెందిన జ్ఞానేంద్రియాల్లో ఘ్రాణశక్తి ఒకటి. కీటకాలలోనూ, చేపలలోనూ వానపాముల్లోనూ... అలా చాలా జీవుల్లో వాసన చూసే శక్తి దృష్టి కంటే మెరుగ్గా వుంటుంది. ఆ శక్తి పక్షుల్లో క్షీణించినా, క్షీరదాల్లో ఉచ్ఛస్థితికి చేరింది. అంటే మానవుల్లో అత్యధికంగా వుందని కాదు - మనకంటే శునకాలలో ఆశక్తి చాలా ఎక్కువ. చాలా సందర్భాలలో ఈ అద్భుత జ్ఞానేంద్రియం సాయంతో జీవులు తమ జీవితాలను కాపాడుకుంటూ, ఆహారాన్ని అన్వేషిస్తూ ఉంటాయి. ఇదే ఘ్రాణశక్తి ఆధునిక మానవుల మానసిక స్థితిపై కూడా ప్రభావం చూపుతుందని పరిశోధనలు తెలుపుతున్నాయి.

డా॥ కాకర్లమూడి విజయ్

ఆత్మవిశ్వాసాన్ని పెంచే సువాసనలు!

సెంటు, పరిమళం, సువాసన అనగానే అదేదో స్త్రీలకు సంబంధించిన విషయం అని చాలామంది అనుకుంటారు. పురుషులకు 'ఆఫ్టర్ షేవ్'లూ, డియోడరెంట్లూ మామూలేగానీ అందమైన సీసాల్లోని పెర్ఫ్యూమ్‌లు మాత్రం స్త్రీలకేనన్న భావన వుంది. కానీ బోలెడంత పరిధివున్న ఈ సువాసన ద్రవ్యాల వ్యాపారం ఇప్పుడిప్పుడే పురుషపుంగవులనూ ఆకర్షిస్తోంది. అందుకు విజ్ఞానశాస్త్ర సాయం కూడా వుండటం విశేషం.

లివర్ పూల్ విశ్వవిద్యాలయానికి చెందిన క్రెగ్ రాబర్ట్స్ బృందం సువాసనలపై పరిశోధిస్తోంది. సువాసనలు మనుషుల 'మూడ్స్' మార్చగలవని చాలాకాలం క్రితమే తెలిసినా (మల్లెపూలు, అగరొత్తులు... వాటి ప్రభావం మనకు తెలిసిందే కదా!) ఈ పరిశోధకులు కనుగొన్నది కొత్తది. పురుషులు తమ శరీర సహజ వాసనను మార్చుకుంటే వారిలో ఆత్మవిశ్వాసం అధికమౌతుంది. అనేక విడతలుగా నిర్వహించిన ప్రయోగాల ఫలితాలు వెల్లడించింది ఇదే. సువాసనలు అవి ధరించిన వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఏ మేరకు పెంచుతాయంటే, వారి హావభావాలు సైతం ఇతరులకు ఆకర్షణీయంగా వుంటాయి - ప్రత్యేకించి స్త్రీలకు!"

బహుశా ఇదే సూత్రాన్ని వర్తింపచేసుకుని అనేక 'సెంట్లు' స్త్రీలను ఆకర్షిస్తున్నాయనే విధంగా వ్యాపార ప్రకటనలు హోరెత్తుతున్నాయి.

వాస్తవానికి కృత్రిమ సువాసనల ఉపయోగం, పనితనం వేరుగా వున్నాయి. చెమట, ఇతర 'అవాంఛనీయ' వాసనలను కప్పిపుచ్చడం వాటిలో ఒకటి. అయితే అసలు శారీరక వాసనలకే ప్రత్యేక ఉపయోగం వుంది. ఆ వాసనకు కారణం ఫెర్మోన్లనే రసాయనాలు. అవి ఒక్కోజీవిలో ఒక్కో రకంగా వుంటాయి, ఒక్కో ప్రత్యేకమైన వాసనను ఇస్తాయి. అటువంటి శారీరక వాసనల వల్ల జీవులు (మనుషులతో సహా) జత కట్టడం వీలౌతుంది. పురుషుల ఉనికి స్త్రీలకు తెలుస్తుంది. కానీ చెమట వంటి స్రావాలు నిలువ వుంటే, వాటిలో బాక్టీరియా చేరి సహజ వాసన దుర్వాసనగా మారుతుంది. ఆ కొత్త వాసన వల్ల ప్రకృతి ఉద్దేశ్యం నెరవేరడం సాధ్యం కాదు. అయితే అటువంటి సమస్య విపరీతంగా చెమట వెలువర్చే మానవులదే కావడంలో వారు కృత్రిమ సువాసనలను వాడటం ప్రారంభించారు.

సువాసనలు స్థూలంగా ఆకర్షించడానికే ఉద్దేశించబడ్డాయి - ఏవో కొన్ని సందర్భాలలో తప్ప. పైగా ఒకరికి నచ్చిన వాసన మరొకరికి వెగటు కలిగించవచ్చు. మానవులలో శుభ్రత లోపించడంవల్ల మాత్రమే దుర్వాసన వెలువడుతుందన్నది పాక్షిక వాస్తవం. వ్యాధులు, అనారోగ్యం, వార్ధక్యం కూడా కాస్త దుర్వాసనలకు కారణం అవుతాయి. పరిశోధకులకు ఈ సత్యం కూడా సహాయపడింది. అటువంటి దశలో వున్నవారు ఇతరులకు ఆకర్షణీయంగా వుండరు!

ఫెర్మోన్ల విషయానికొస్తే - అవి మానవులలో వున్నాయనేది ఇంకా కచ్చితంగా తెలియదు. కొన్ని రకాల కీటకాలు ఫెర్మోన్లని విడుదల చేసి కొన్ని కిలోమీటర్ల దూరాన వున్న ఆడకీటకాల్ని ఆకర్షిస్తాయి. మానవులలో దాదాపు ఇటువంటి పదార్థమే - ఆండ్రోస్టేడినోన్ వుంది. ఇది చెమటలోని టెస్టోస్టిరోన్ రూపాంతరం. ఈ పదార్థం పురుషులలో మాత్రమే వుంటుంది. దీని ప్రభావం వల్ల స్త్రీ మెదడులో కొన్ని భాగాలు ప్రేరేపించబడతాయని శాస్త్రీయ అధ్యయనాలు తెలిపాయి. కానీ ఆ ప్రేరేపణలవల్ల స్త్రీలలో రుతుక్రమ మార్పులు కూడా సాధ్యమేనని తేలింది. అయితే తత్కారణంగా స్త్రీల ప్రవర్తనలో మార్పులు మాత్రం సంపూర్ణంగా తెలియలేదు.

కాబట్టి, ఒకవేళ మానవులలో ఫెర్మోన్లు వున్నా అవి స్త్రీ ఆకర్షణా పదార్థాలుగా పనిచేయవని కొందరు అంటున్నారు. ఆ కారణంగా ఎటువంటి కృత్రిమమైన సువాసన కూడా వశీకరణ మాయ చేయదు.

ఈ నేపథ్యంలో సవాసనలు ఆత్మవిశ్వాసాన్ని ఏవిధంగా పెంచగలుతున్నాయన్నది ప్రశ్న. 'తమ నుండి దుర్వాసన రావడం లేదు' అన్న ఆలోచనే అందుకు కారణమని మనోవైజ్ఞానికులు అంటున్నారు. పైగా, తమ వంటిపై జల్లుకున్న వాసన ఇతరులను ఆకర్షిస్తుంది (కనీసం వారిని దూరం చేయదు) అన్న ఆలోచన కూడా ఒకరకమైన నిబ్బరాన్ని ఇస్తుందని అంటున్నారు. ఇది స్త్రీ పురుషులిద్దరికీ వర్తిస్తుందన్నది నిర్వివాదాంశం. ✠

ఆరోగ్యం

గాటు పెట్టకుండా సైనస్ చికిత్స

డాక్టర్ బి.సుస్మిత
ఇఎన్‌టి సర్జన్
ప్రైమ్ హాస్పిటల్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.
ఫోన్ : 98485 36124

చాలామంది తమకొచ్చిన సమస్యను సైనసైటిస్‌గా గుర్తించడంలో విఫలమవుతుంటారు. ఊపిరాడకపోవడంతో సాధారణంగా చాలా మంది ఛాతీ వైద్య నిపుణుల దగ్గరికి వెళ్తారు. లంగ్ ఫంక్షన్ టెస్ట్ చేయించుకుంటారు. కొంత మంది సైకియాట్రిస్టులనూ సంప్రదిస్తారు.కొంత మందైతే ఇదేదో గుండెకు సంబంధించిన సమస్య అని కార్డియాలజిస్టును కూడా కలుస్తారు. చివరికి ఇన్‌ఎన్‌టి వైద్యుల వద్దకు వస్తారు. ముక్కులో బ్లాక్ అవ్వడం వల్ల ఊపిరందకపోవడం, కొంచెం దూరం నడిస్తే ఆయాసం రావడం, ముక్కు పట్టేయడం, తరచూ జలుబు, నిద్ర పట్టకపోవడం, తలనొప్పి వంటి సమస్యలొస్తాయి. అసలు సైనసైటిస్ ఎందుకొస్తుంది? లక్షణాలేంటి? దానికి కారణాలేంటి? ఎటువంటి పరీక్షలు చేసి వ్యాధిని నిర్ధారిస్తారు? అందుబాటులోకి వచ్చిన ఆధునిక చికిత్స సైనసైటిస్ ఎండోస్కోపిక్ వివరాలేంటి? వంటివి ఈ వారం తెల్సుకుందాం.



ముఖంపైన ఉండే కపాలం బరువు తగ్గించేందుకు ఉండే గాలి గదులను సైనస్‌లు అంటారు. ఇవి నాలుగు జతలుంటాయి. ఇన్‌ఫ్లమేషన్ (వాపు), ఇన్‌ఫెక్షన్ వచ్చినప్పుడు సైనస్ ముఖద్వారాలు బ్లాక్ అయి (మూసుకుపోయి) ఇక్కడ బ్యాక్టీరియా పెరుగుతుంది. ఫలితంగా చీము నిండిపోతుంది. చివరికి సైనస్‌లు మూసుకుపోతాయి. యాంటిబయాటిక్స్ వాడినా మూసుకున్న సైనస్ తెరుచుకోకపోతే క్రానిక్ సైనసైటిస్ అంటారు. మళ్లీ మళ్లీ ఇన్‌ఫెక్షన్లు వస్తాయి. శాశ్వతంగా బ్లాక్ అయ్యే అవకాశముంది.

లక్షణాలు

నాలుగు జతల సైనస్‌లలో ఒకే జత ప్రభావితం అయినప్పుడు ఒక్కో సమస్య ఉత్పన్నమవుతుంది. మాక్సిలర్ సైనసైటిస్ వల్ల దవడ పైభాగం, చెంపలపై నొప్పి వస్తుంది. ఫ్రాంటల్ సైనసైటిస్ వల్ల నుదుటిపై నొప్పి కలుగుతుంది. ఇతినాయిడ్ సైనసైటిస్ వల్ల ముక్కు పైభాగంలో రెండు వైపులా, కంటికి ముందు నొప్పి ఏర్పడుతుంది. స్ఫినాయిడ్ సైనసైటిస్ వల్ల కంటి వెనక, మాడుమీద నొప్పి వస్తుంది. కళ్లు ఉబ్బడం, గొంతులోకి తెమడ రావడం, చెవినొప్పి, మింగలేకపోవడం, రుచి మారడం, మెడ నొప్పి వస్తాయి. ఇవి కాక నిరంతరం సైనసైటిస్ రావడం వల్ల వారికి తరచూ ఇన్‌ఫెక్షన్, అస్వస్థతగా వుండడం, దగ్గు, జలుబు, బలహీనంగా ఉండడం, గొంతు మారడం, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

కారణాలు

సైనస్ సమస్యకు ముఖ్యమైన కారణం ముక్కు అలర్జీ. వీరికి తరచూ జలుబు రావడం, ముక్కులో ఇన్‌ఫ్లమేషన్ వచ్చి ఎక్కువ రోజులుంటే ముక్కు బ్లాక్ అవుతుంది. మధుమేహం నియంత్రణ లేని వారిలో, హెచ్‌ఐవి రోగుల్లో ఫంగస్ వల్ల సైనసైటిస్ వస్తుంది. ఇది మెదడుకు చేరుకుని కళ్లపై ప్రభావం చూపుతుంది. ఫలితంగా అంధత్వం వచ్చే అవకాశముంది. ఆస్తమా రోగుల్లో కూడా ఈ సమస్య వుంటుంది. ఎక్కువ ఆస్ప్రిన్ వాడే వారిలో ముక్కు అలర్జీలు వస్తాయి.

వైద్య నిర్ధారణ పరీక్షలు

యాంటి బయాటిక్ మందులు వాడినా రెండు వారాలకు పైగా జలుబు తగ్గకుంటే సైనసైటిస్‌గా మారుతుందని అర్థం చేసుకోవాలి. ఎక్స్‌రే, తర్వాత సిటి స్కాన్‌తో సైనసైటిస్ ఏ భాగంలో వుందనేది నిర్ధారణ చేస్తారు.

చికిత్స

మొదటి రెండు వారాలు యాంటి బయాటిక్స్ ఇస్తారు. మూసుకున్న సైనస్‌లు తెరుచుకోవడానికి నాసల్ స్ప్రే వాడతారు. ఇవి వాడినా సైనస్‌లు తెరుచుకోకుంటే సిటి స్కాన్ చేస్తారు. ఇంతకు ముందు సైనసైటిస్ సమస్యను తొలగించడానికి ముక్కును తెరిచే ఆపరేషన్ చేసేవారు. ఏ భాగంలో సైనస్ వుందో ఆభాగంలోని మ్యూకోజాను తొలగించేవారు. దీని వల్ల ముక్కుపై కోతపెట్టిన మచ్చలు కనిపించేవి. అంతేకాక ఈ పద్ధతి వల్ల మళ్లీ మళ్లీ సైనస్ వచ్చే అవకాశాలుండేవి. ఇప్పుడు ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల ముక్కుపై కోత పెట్టాల్సిన అవసరం లేదు. ఎండోస్కోప్‌ను లోపలికి పంపించి ఎక్కడ ఇనఫ్లమేషన్ వుందో గుర్తించి మ్యూకోజాను తీసేస్తారు. ఆరోగ్యంగా వున్న మ్యూకోజా దెబ్బతినదు. చీము వుంటే శుభ్రపరుస్తారు. దీని వల్ల రక్తస్రావం కలగదు. ఒకటి రెండు రోజుల్లో రోగి తన పనులు తాను చేసుకోవచ్చు. కాంప్లికేషన్లు తక్కువ. మళ్లీ వచ్చే అవకాశం చాలా తక్కువ. మళ్లీ సైనసైటిస్ ఎందుకొస్తుందంటే.. సర్జరీ తర్వాత రోగి వైద్యుల సలహాలు తూచా తప్పకుండా పాటించాలి. మందులు వాడాలి. అలర్జీ కలిగించే వాతావరణానికి దూరంగా వుండాలి. క్రమం తప్పకుండా డాక్టర్ చెప్పిన తేదీలో కలవాలి. సైనసైటిస్ ఎక్కువైతే ముక్కు లోపల పాలిప్స్ పెరుగుతాయి. వీటి చికిత్స చేస్తే నయమయ్యే అవకాశం 50-50 శాతం వుంటుంది.

ఇంతకు ముందు ఎప్పుడూ లేనిస్పె షల్ ఆఫర్

ఈ అద్భుత అవకాశం 2500 మందికి మాత్రమే.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	+	డివిజన్-2	+	డివిజన్-3	=	ఇవన్నీ
రూ.130/-		రూ.170/-		రూ.210/-		రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ, డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
New No. 203,(D) Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, ఒక డైరీ మరియు 4 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.
(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

4734

స్పెషల్ ఆఫర్ కూపన్.

Name: ....

Address: ....

....

.... Pincode: [ ][ ][ ][ ][ ][ ]

కథ

నేను జీవితంలో దెబ్బతిన్నప్పుడు ఒక్క ప్రశ్నకూడా వేయకుండా వాళ్లు నన్ను కడుపులో పెట్టుకుని చూశారు. వృద్ధాప్యంలో వాళ్లని చూడాల్సిన బాధ్యత ఇప్పుడు నా మీద వుంది. మా ఊళ్లోనే నాలుగు కంప్యూటర్లతో ఒక ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించాను ప్రస్తుతం గతం గురించి ఆలోచించడానికి కూడా తీరిక లేనంత బిజీ అయ్యాను. ఇప్పుడు కూడా డిఆర్‌డిఏ వాళ్లు గ్రామీణ మహిళలకు కంప్యూటర్ అవగాహన కల్పించడానికి ప్రాజెక్టు ప్రారంభిస్తున్నారట. దానికి మా ఇనిస్టిట్యూట్ తరపున టెండర్ వేయడానికి వచ్చాను.

సీత చచ్చిపోయింది...

సరిదే నాగేశ్వరరావు

'సీత చచ్చిపోయింది...'

'ఆత్మహత్య చేసుకుంది...'

'ఎవరు చెప్పారు...?'

'ఇంకెవరూ వాళ్ల ఆయనే చెప్పాడు... ఉదయం నుంచి ఏకధాటిగా ఏడుస్తున్నాడు... రిక్షావాళ్లనీ, కరివేపాకు అమ్మేవాళ్లని దగ్గర కూర్చోబెట్టుకుని మరీ ఏడుస్తున్నాడు..'

'చేతిలో బుడ్డీ ఉందా...?'

'లేకేం.. ఒంటిమీద జంధ్యం లేకపోయినా పర్వాలేదు గానీ, చేతిలో బుడ్డీ లేకపోతే అయనకి తెల్లారదుగా...' వ్యంగ్యంగా అంది లక్ష్మి. వాళ్లంతా కూరలబండి దగ్గర కూరగాయలు కొంటున్నారు. బెండకాయలు ఏరినంత ఈజీగా మాటలు పారేసుకుంటున్నారు.

'అయినా... దానికి అదేం పోయేకాలం బలవంతంగా చావడం..' బుగ్గలు నొక్కుకుంది వర్ధనమ్మ.

'ఆ.. అది చావకపోతే ఈ ముదనష్టపు మొగుడే ఇప్పుడో అప్పుడో చంపేస్తాడాని.. తానే చచ్చుంటుంది. మరోసారి వ్యంగ్యంగా అంది లక్ష్మి.

'ఇంతకీ ఎందుకు చచ్చిందంటారు...?' ఆరా తీసిందొకావిడ.

'ఆ.. ఏముందీ మొగుడు రోజూ తాగొచ్చి తంతుంటే భరించలేక ఆత్మహత్య చేసుకుని ఉంటుంది. అయినా మగాడన్నాక ఆ మాత్రం తాగడా.. కోపమొస్తే చేయి చేసుకోడా..!' ఈసడింపుగా అంది పార్వతమ్మ.

'ఛ... అది కాదర్రా.. అసలు విషయం ఆ ... సీతకి వాళ్లింటికి వచ్చే ఎర్రని కుర్రాడికీ సంబంధం ఉందట... అది కాస్తా బయట పడేసరికి మొగుడే తన్ని తగలేశాడు.. ఆ అవమానం భరించలేక చచ్చుంటుంది...' రహస్యం గొంతు తగ్గించి చెప్పింది దమయంతి.

'అవును ఆ కుర్రాడూ, సీతా వెన్నెల్లో కూర్చుని గంటలకొద్దీ కబుర్లు చెప్పుకోవడం నేనూ చూశాను.. ' తన పిన్ని గురించి సాక్ష్యం చెప్పింది ఉమ.

'అందుకే ననుకుంటా.. సాయంత్రం అయితే చాలు తెల్లచీర కట్టుకుని... తల్లో మల్లెపూలు పెట్టుకుని అభిసారికలా తయారయ్యేది...' ఈసడింపుగా అందీ వర్ధనమ్మ.

వాళ్ల మాటలు వింటున్న నాకు ఒళ్లు కంపరం కలిగింది. సీత బతికున్నప్పుడు వాళ్లంతా ఆమెను ఎంత గౌరవించేవాళ్లో నాకు తెలుసు. ఆమె దగ్గర సాయం పొందని వాళ్లు అక్కడ ఎవరూ లేరు. ఈరోజు ఏ సీత గురించి నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారో... అదే సీతని ఆకాశానికి ఎత్తేసిన వాళ్లే... సీత ఇక రాదనే నిజం వాళ్ల అంతర్ముఖాల్ని బహిర్గతం చేసింది. సీత మొగుడే ఆమెను చులకన చేయడంతో వాళ్ల గొంతులకి బలం వచ్చింది. తమ మధ్య లేని తోటి మహిళని ఆడిపోసుకోవడంలో వాళ్లంతా ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. పైశాచికానందాన్ని పొందుతున్నారు.

వాళ్లు మాట్లాడుకునే సీత గురించి నాకు తెలుసు... పెళ్లై అత్తారింట అడుగుపెట్టిన నాటి నుంచీ ఆమె పడిన వేదన నాకు తెలుసు. వాళ్ల ఇంటి పక్కనే మా ఇల్లు.

'పసుపు పచ్చని మడికట్టు చీరతో... కాళ్లకు పారాణీ... కాలివేళ్లకు తెల్లగా మెరుస్తున్న మట్టెలు... పచ్చని మెడలో అంతకన్నా పచ్చగా మెరుస్తున్న తాళి... అందమైన చిరునవ్వు.. అంతకన్నా అందమైన హృదయంతో ఆ ఇంట అడుగుపెట్టిన సీత చాలా తక్కువ సమయంలోనే ఆ వీధిలో అందరి మనసుల్ని తన మాటతీరుతో దోచుకుంది. అయితే ఆ ఇంట ఆమె ఏ ఒక్కరినీ కదిలించలేకపోయింది. తన భర్త పైకి కనిపించేంత మంచివాడు కాదన్న విషయం చాలా తక్కువ సమయంలోనే ఆమెకి అర్థమైంది. అయినా సర్దుకు పోవడం అలవాటు చేసుకుంది. ఆమె మంచితనాన్ని అందరు మగవాళ్లలాగే అతనూ అలుసుగా తీసుకున్నాడు. రాను రాను ఆమె స్వేచ్ఛకు అడ్డుకట్టలు వేయడం ప్రారంభించాడు. తన ఫ్రెండ్స్ మధ్యకి తానే ఆమెని పిలిచి... ఆనక వాళ్లు వెళ్లిపోయాక... వారితో

సంబంధం అంటగట్టి సీతను వేధించటం ప్రారంభించాడు. వీధిలో ఎవరి ఇంటికి వెళ్లినా చివరికి పేరంటానికి వెళ్లినా ఆరా తీయటం ప్రారంభించాడు. ఆఫీసుకు వెళ్లినట్టే వెళ్లి హఠాత్తుగా ఇంటికి వచ్చేవాడు. వచ్చినవాడు ఊరకనే ఉండక ఇల్లంతా వెదికేవాడు. హఠాత్తుగా ఫోన్ చేసి ఫోన్ ఎందుకు ఎంగేజ్ వచ్చిందని యాగీ చేసేవాడు. అతని వేధింపు ఏ స్థాయికి వెళ్లిందంటే... సీత తండ్రి రామచంద్రయ్య కూతుర్ని చూద్దానికి వచ్చినా... ఫోన్‌లో మాట్లాడినా పెద్ద రాద్ధాంతం చేసేవాడు. 'ఫోన్‌లో ఎవరు...? ఇంతసేపు ఏంటి కబుర్లు...' లాంటి మాటలతోనే కాకుండా ఫోన్ రింగ్ అవగానే ముందు సీతను హలో అనమని ఆమె నుంచి రిసీవర్ లాక్కుని అవతలివాళ్లు ఏం మాట్లాడుతున్నారో వినేవాడు. కొంతకాలానికి ఇంట్లో సెల్‌ఫోన్ పెట్టి స్పీకర్ ఆన్‌చేసి సీతను మాట్లాడమని వినేవాడు.

ఇదంతా భరించినంత కాలం భరించిన సీత ఇక ఎదురు తిరగటం ప్రారంభించింది. ఇంటికి వచ్చిన స్నేహితులతో స్వేచ్ఛగా మాట్లాడేది. తన మానాన తాను వ్యక్తిత్వంతో నడుచుకునేది. ఈ మార్పుని అతను భరించలేకపోయేవాడు. తరచూ సీతమీద చేయి చేసుకునేవాడు... స్నేహితులు, బంధువుల ఎదుట ఆమెను చులకన చేసి మాట్లాడేవాడు... ఆ తర్వాత సీతకు తన స్నేహితుడికీ మధ్య అక్రమ సంబంధం అంటగట్టి ప్రచారం చేయనారంభించాడు. ఇది తెల్సి సీత మొదట ఖిన్నురాలైంది. కొంతకాలం మూగగా రోదించింది. ఆ తర్వాత ఎదురు తిరిగింది. దీంతో భార్యాభర్తల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కాస్తా బహిరంగ వివాదమైంది. ఈ క్రమంలోనే సీత అతనితో ఇమడలేక పుట్టింటికి వెళ్లింది... ఆ తర్వాత నెల రోజులకే ఆమె ఆత్మహత్య చేసుకుందని అతను కబురు తీసుకొచ్చాడు..

అతని మాట మొదట నేను నమ్మలేదు... ఎందుకంటే సీత అంత బలహీనురాలంటే నేనే కాదు ఆమె గురించి తెల్సినవాళ్లెవరూ నమ్మరు. కానీ అతను సీత దినకర్మలు సైతం చేయడంతో నమ్మక తప్పలేదు. నా కళ్లముందే ఓ మహిళ జీవితం తెల్లారడం తల్చుకుంటే నాకు ఇప్పటికీ బాధ కలుగుతోంది.

ఇది జరిగి దాదాపు ఏడాది కావస్తోంది. ఒకరోజు ఆఫీసు పనిమీద కాకినాడ డిఆర్‌డిఏ ఆఫీసుకు వెళ్లాను. పార్కింగ్ ప్లేస్‌లో బైక్ ఉంచి నడుస్తున్న నేను ఎదురుగా వస్తున్న ఆమెను చూసి ఒక్క క్షణం ఆశ్చర్యపోయాను. గంధం రంగు చీర... అదే రంగు బ్లౌజ్..విశాలమైన నుదురు పాపిడి దగ్గర బొట్టు పెట్టినట్లు చిన్నమచ్చ.... గంభీరంగా అడుగులు వేసేటప్పుడు కుడివైపుకు కొంచెం ఒరిగి నడిచే తీరు... చేతిలో హ్యాండ్ బ్యాగు మోముపై చిన్న చిర్నవ్వు ... సందేహం లేదు... ఆమె సీతే.

నడక వేగం పెంచి ఆమె ముందు నిలిచాను. ఏదో ఆలోచిస్తున్న సీత నన్ను చూసి ఒక్కక్షణం ఉలిక్కిపడింది. వెంటనే తేరుకుంది. పలకరింపుగా నవ్వింది. అదే ఆమె ప్రత్యేకత. ఎటువంటి క్లిష్ట సమయంలోనైనా తన ఫీలింగ్స్ బయటపడనివ్వదు.

'ఏం సార్. ఏమిటి మీరిక్కడ..?' పలకరిస్తూనే ప్రశ్నించింది.

'ఆ ప్రశ్న నేనడగాలి మిమ్మల్ని.. నేను పనిచేసేది ఈ డిపార్ట్‌మెంటే కదా...'

'ఓసారి మర్చేపోయాను.. నేను చిన్న పనుండి వచ్చానండి... ఏంటీ మీ ఆవిడా, అందరూ బావున్నారా..?'

'ఓ అంతా శుభ్రంగా ఉన్నారు... అయినా మీరేంటి అలా.. మీరు చనిపోయానని అతను ఊరంతా ప్రచారం చేశాడు... ఏంటి ఇదంతా...' ఆవేదనగా అన్నాను.

సీత గాఢంగా నిట్టూర్చింది.. చెబుతాను శ్రేయోభిలాషులు మీకు కాకపోతే ఇంకెవరికి చెబుతాను... అలా వెళ్లి కూర్చుందామా...? దూరంగా రావిచెట్టు కింద సిమెంట్ బెంచ్ చూపింది.

ఇద్దరం వెళ్లి కూర్చున్నాం.

కొంతసేపు మౌనం తర్వాత సీత చెప్పడం ప్రారంభించింది.

'నేను బతికుండటం మీకు ఆశ్చర్యం కలిగించింది కదూ..!' అడిగింది

'అది కాదు మీరు ఆత్మహత్య చేసుకున్నారని... అతను మమ్మల్నందర్నీ నమ్మించాడు.. మీకు దినకర్మలు కూడా చేశాడు... మూడు నెలలు గడవకముందే ఇంకో ఆమెను తెచ్చుకున్నాడు. ఇదంతా ఏమిటి మీరు ఇంతకాలం ఎక్కడ ఉన్నారు.. ఈ అన్యాయం ఎలా సహించారు...' కోపంగా ప్రశ్నించాను.

సీత నవ్వింది. 'తప్పేముంది.. అతని నైజం ఎలాంటిదో అలాగే ప్రవర్తించాడు. కానీ అతను చెప్పిన దాంట్లో ఒకటి మాత్రం పచ్చి నిజం ఉంది.... అదేంటంటే సీత చచ్చిపోయింది చెప్పడం' కూల్‌గా అంది సీత.

మరోసారి ఆశ్చర్యపోవడం నావంతైంది.

సీత చెప్పడం కొనసాగించింది. 'అవునండి.. మొగుడు కొట్టినా.. తిట్టినా.. తప్పతాగి ఒంటికొచ్చినా... కళ్లముందే మరోదానితో కులికినా .. దారంట పోయేవాళ్లతో రంకు కట్టినా... అదంతా సంప్రదాయంలో భాగమని... మొగుడంటే ప్రత్యక్ష దైవమని గుడ్డిగా నమ్మి ఒదిగి ఉండే సీత చచ్చిపోయింది. తన భావాల్నీ కర్కశంగా అణిచేసి... తన ఆశల్ని, అభిరుచుల్ని నాశనం చేసుకుని సమాజం కోసం... ఈ కుల పెద్దలకోసం జీవచ్ఛవంలా బతికే సీత చచ్చిపోయింది. మొగుణ్ణి ఎదిరిస్తే చుట్టుపక్కల వాళ్లు ఏమనుకుంటారో... పుట్టింటికి వెళ్లిపోతే అమ్మానాన్నకి భారమౌతానేమో అని అనుక్షణం భయపడుతూ బతికే సీత చచ్చిపోయింది.... ఇప్పుడు మీ ఎదుట ఉన్నది మరోజన్మ ఎత్తిన సీత... బాధల అగ్ని ప్రవేశం చేసి పుటం పెట్టిన బంగారంలా మారిన సీత..."ఆవేశంగా చెప్పింది.

'ఏం జరిగింది...? నెమ్మదిగా అడిగాను.

'ఏం జరుగుతుంది..? కొత్తగా ఏమీ జరగలేదు... మగవాడి దాష్టీకాన్ని ఎదిరించిన ఆడదానికి ఏంజరుగుతుందో నాకూ అదే జరిగింది. అతని దౌర్జన్యాల్ని ఎదిరించాను... నాకూ ఆత్మాభిమానం... మనసూ ఉన్నాయని గుర్తు చేశాను. అతనిష్టానుసారం అతనుంటే అతనికి ఇష్టమైనట్లు నేనుండలేనని స్పష్టం చేశాను. నా మనసుకు నచ్చినట్లే బతకదలిచానని చెప్పాను. అది అతని అహాన్ని దెబ్బ తీసింది. పశుబలంతో నన్ను అణచి వేయాలని చూశాడు. ఎదురు తిరిగి పుట్టింటికి వచ్చేశాను. నా చెల్లి సాయంతో బెంగుళూరులో కంప్యూటర్ ట్రైనింగ్ తీసుకున్నాను. అదే సమయంలో నా తిరుగుబాటును తట్టుకోలేని అతను నేను లేచిపోయానని ప్రచారం చేశాడు. నాగురించి తెలిసిన వాళ్లు అతనికే గడ్డి పెట్టారు. చివరికి నేను చచ్చిపోయానని ప్రచారం మొదలెట్టాడు. నేను బెంగుళూరులో ఉండిపోవడంతో అతని ప్రచారం రక్తి కట్టింది. నాకూ అదే మంచిదనిపించింది. నేను ఎలాగూ అతని భార్యగా నీచమైన బతుకు బతకదలుచుకోలేదు. సుదీర్ఘంగా చెప్పి ఆగి ఊపిరి పీల్చుకుంది సీత.

'మరి ఇప్పుడు ఎలా, ఎక్కడ ఉంటున్నారు..?

'అమ్మా... నాన్నతో. 70వ పడిలో పడిన వారికి నా అవసరం ఇప్పుడు చాలా ఉంది. పైగా నేను జీవితంలో దెబ్బతిన్నప్పుడు ఒక్క ప్రశ్నకూడా వేయకుండా వాళ్లు నన్ను కడుపులో పెట్టుకుని చూశారు. వృద్ధాప్యంలో వాళ్లని చూడాల్సిన బాధ్యత ఇప్పుడు నా మీద వుంది. మా ఊళ్లోనే నాలుగు కంప్యూటర్లతో ఒక ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించాను ప్రస్తుతం గతం గురించి ఆలోచించడానికి కూడా తీరిక లేనంత బిజీ అయ్యాను. ఇప్పుడు కూడా డిఆర్‌డిఏ వాళ్లు గ్రామీణ మహిళలకు కంప్యూటర్ అవగాహన కల్పించడానికి ప్రాజెక్టు ప్రారంభిస్తున్నారట. దానికి మా ఇనిస్టిట్యూట్ తరపున టెండర్ వేయడానికి వచ్చాను' అని చెప్పింది సీత.

ఆమె ఆత్మవిశ్వాసం చూసి నాకు ముచ్చటేసింది. భర్త నిరాదరణను భరిస్తూ ఎలాగోలా బతికేసే చాలామంది మహిళలకు ఆమె ఒక మేలుకొలుపులా కనిపించింది. జీవితంలో దగాపడిన అతివలకు ఆమె నిలువెత్తు ఆత్మవిశ్వాసంలా కనిపించింది.

ఆమె చెప్పింది నిజమే... అప్పటి సీత చచ్చిపోయింది. ఇప్పుడు నా ముందున్నది మానసిక పరిపక్వతతో జీవించే సీత.

నా ముందున్న సీత చైతన్యానికి ప్రతీక. తనలాంటి ఎందరో మహిళలకు దారిచూపే దీపిక. ఆమె మార్గం దగాపడిన మహిళలకు మార్గదర్శకం. అదే మాట ఆమెతో చెప్పాను. చిన్నగా నవ్వి ముందుకు సాగింది సీత. నాకు తెలుసు డిఆర్‌డిఏ ప్రాజెక్టు కాంట్రాక్టు సీతకు వస్తుంది. ఎందరో మహిళల జీవితాల్లో తాను వెలుగు నింపుతుంది. ఇది డిఆర్‌డిఏ పిడి నా ఫ్రెండ్ అయినందుకు చెప్పడంలేదు. సీత ఆత్మవిశ్వాసం మీద నాకున్న నమ్మకం అలాంటిది.

ఓ మంచి పుస్తకం

సాహిత్య పదాలు సామాజిక భావాలు

సాహిత్య రంగంలో భిన్న తరాల వారికి భిన్న స్థాయిల వారికి మధ్య వుండే అవగాహనాపరమైన అగాధాలను పూరించుకోవడానికి ఈ నిఘంటువు దోహదపడుతుంది. ఉదాహరణకు సామ్యవాద వాస్తవికత, సవిమర్శక వాస్తవికత, యాంగ్రీ యంగ్‌మాన్, యాంటీ క్లైమాక్స్, వస్తువు, రూపం సారం వంటి పదాలను తరచూ ఉపయోగిస్తుంటారు. శ్రోతలలో లేదా పాఠకులలో (ఆ మాటకొస్తే రచయితలలో కూడా) సందేహాలు కలుగుతుంటాయి.

తెర

సాహిత్యానికి సమాజానికి అవినాభావ సంబంధం వుంటుంది. సమాజంలో అంశాలు, సమాజంలోని వ్యక్తుల ఆలోచనలు రకరకాల రూపాల్లో సాహిత్యంలో ప్రతిఫలిస్తుంటాయి. సమాజం చలనశీలమైనట్టే సాహిత్యం కూడా అనేక మార్పులకు లోనవుతుంటుంది. రచనలు చేసే వారికి ఆ అవగాహన వున్నా లేకున్నా ఇవన్ని వారి సృజనలో ప్రతిబింబిస్తుంటాయి. సమాజంలో మార్పులను శాస్త్రీయంగా అధ్యయనం చేసినట్టే సాహిత్యంలో విభిన్నాంశాలను కూడా లోతుగా పరిశీలించి ఆకళింపు చేసుకోవలసి వుంటుంది. ఈ క్రమంలోనే రాజకీయ సామాజిక సిద్ధాంతాల వలెనే సాహిత్యంలోనూ పలు రకాల సిద్ధాంతాలు, సూత్రీకరణలూ, వర్గీకరణలు జరిగాయి. వాటికి సంబంధించిన భావజాలం పదజాలాన్ని సృష్టించింది. భూస్వామ్య పెట్టుబడిదారీ సమాజాలు, తర్వాత వచ్చిన సామ్యవాద సిద్ధాంతం కూడా సాహిత్యాన్ని తమ తమ రీతుల్లో ప్రభావితం చేశాయి. అంతకు ముందే వున్న సవిమర్శక వాస్తవికవాద రచనారీతి సామ్యవాద సిద్ధాంత ప్రభావంతో మరింత సమగ్రత సంతరించుకుంది. మరోవైపున వ్యక్తివాదతత్వమూ, అరాచకత్వమూ కూడా సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి.. సాహిత్యం సృజనాత్మక ప్రక్రియ గనక ప్రతిభా సంబంధమైన ప్రయోగశీలమైన అంశాలు మరికొన్ని. శాస్త్ర విజ్ఞానం చారిత్రక రాజకీయ దశల వల్ల కలిగిన ప్రభావాలు కొన్ని.

ఉదాహరణకు నన్నయ్య భారత రచన ప్రాగంభంలోనే దాన్ని ధర్మతత్వజ్ఞులు ధర్మశాస్త్రమంటారని, రాజనీతికోవిదులు మరో రకంగా చూస్తారని చెప్పుకున్నాడు. సాహిత్యంలో అనాది నుంచి వున్న ఈ భిన్న పార్శ్వాలనూ విభిన్న వ్యాఖ్యానాలను అర్థం చేసుకోవడానికి సాహిత్య కోవిదులు సామాజిక శాస్త్రజ్ఞులు కూడా విస్తారమైన అధ్యయనం చేశారు. అందరూ అన్నిటినీ ఆమోదించకపోయినా కాలక్రమంలో అంగీకృత పదజాలం ఏర్పడింది. ఏఏ ఇతివృత్తాలను శైలీ విన్యాసాలను ఎలా అర్థం చేసుకోవాలో తెలుసుకోవడానికి ఇవి బాగా ఉపయోగపడతాయి. అవగాహన వున్న వారు వాటిని ఉపయోగిస్తున్నా నేపథ్యం తెలియని వారికి అగోచరంగానే వుంటాయి. కొన్ని సందర్భాల్లో అపార్థాలకూ అయోమయానికి కూడా దారితీయడం కద్దు. ఈ సమస్య నుంచి బయిటపడటానికి మార్గం వాటి క్రోడీకరణ మాత్రమే. ఇటీవలి కాలంలో విద్యావంతుల సంఖ్యతో పాటు కవులు రచయితల సంఖ్య, రచనల సంఖ్య కూడా పెరుగుతున్న దృష్ట్యా ఈ కొరత మరింత ఎక్కువగా కనిపిస్తున్నది. ఎస్.ఎస్.నళిని రూపొందించిన 'సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ' ఆ కొరత చాలా వరకూ తీరుస్తుంది. దీని సరికొత్త ముద్రణ ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. రచయిత్రి హైదరాబాదు విశ్వ విద్యాలయంలో తను చేసిన ఎంఫిల్ పరిశోధక రచనకు మరికొన్ని అంశాలు జోడించి ఈ పుస్తకం తీసుకొచ్చారు. వర్ధమాన రచయితలకూ, వివిధ రకాల అధ్యాపకులకూ, విద్యార్థులకూ, పాత్రికేయులకు కూడా ఉపయోగపడే పుస్తకం ఇది.



224 పేజీల ఈ పుస్తకంలో 180 పేజీలకు పైగా సాహిత్య పదాల అర్థాన్ని అన్వయాన్ని అందించారు. తెలుగు పదాలను బ్రాకెట్లలో ఇంగ్లీషు పదాలతో ఇస్తూ దాన్ని ఎలా అర్థం చేసుకోవాలో చెప్పారు. అంకం అన్న పదంతో మొదలై హైకూ తో ముగిసే ఈ పదకోశంలో ప్రతి దానికి అర్థవంతమైన వ్యాఖ్యానం వివరాలు ఇచ్చారు. దృక్పథం (వ్యూపాయింట్) అతిశయోక్తి (హైపర్‌బోల్), అమలిన శృంగారం (ప్లేటోనిక్ లవ్), దృశ్యం (సీన్), దేశీయత (లోకల్ కలర్), ప్రతీకాత్మకత (సింబాలిజమ్) ఇలా అసంఖ్యాక పదాలను అకారాది క్రమంలో పొందుపరిచి వాటిని ఆధునిక అభ్యుదయ దృక్పథంతో విశ్లేషించారు. వీలైనంత వరకూ సమతుల్యత, సంయమనంతో వివరణనిచ్చే ప్రయత్నం కనిపిస్తుంది. పదాల పొదుపు, భావాల పొందిక పాటించారు.

సాహిత్య రంగంలో భిన్న తరాల వారికి భిన్న స్థాయిల వారికి మధ్య వుండే అవగాహనాపరమైన అగాధాలను పూరించుకోవడానికి ఈ నిఘంటువు దోహదపడుతుంది. ఉదాహరణకు సామ్యవాద వాస్తవికత, సవిమర్శక వాస్తవికత, యాంగ్రీ యంగ్‌మాన్, యాంటీ క్లైమాక్స్, వస్తువు, రూపం సారం వంటి పదాలను తరచూ ఉపయోగిస్తుంటారు. శ్రోతలలో లేదా పాఠకులలో (ఆ మాటకొస్తే రచయితలలో కూడా) సందేహాలు కలుగుతుంటాయి. దీనిపై ఆంగ్లంలో అనేక పుస్తకాలు వున్నాయి గాని తెలుగులో చాలా తక్కువ.

ఈ పుస్తకాన్ని మూడు భాగాలుగా పేర్కొన్నారు గాని వాస్తవంలో పైన ప్రస్తావించిన భాగం పోను మిగిలిన భాగాలు అనుబంధాలవంటివే. పదాల వివరణ బాగున్నా ఏకసూత్రత పాటించి వుంటే ఇంకా బావుండేది. ఉదాహరణలు, సంవత్సరాలు వంటివి అన్నిటికీ లేవు. వాటిని ఇవ్వకపోవడానికి గల కారణాలను రచయిత ముందుగా తెల్పినా దానికి మినహాయింపులున్నాయి. దళిత వాదం వంటివాటిపై వివరణలు మరీ సూక్ష్మమై పోయాయి. భావచౌర్యం (ప్లేజరిజం) వంటి పదాలకు ఇచ్చిన అర్థాలు సమగ్రంగా సూటిగా లేవనిపిస్తుంది. హైకూను కూడా సమగ్రంగా వివరించిన రచయిత్రి నేరుగా పద్యం అన్న పదం, దాని లక్షణాలు ఇవ్వకపోవడం గమనించదగింది. ఇలాటి పుస్తకాలు ప్రామాణికంగా నిల్చిపోవాలంటే విస్తృతంగా అభిప్రాయాలు సేకరిస్తూ ఏకసూత్రతను పెంపొందించుకోవలసి వుంటుంది. రచయిత్రి, పాఠకులు కూడా ముందు ముందు ఆ ప్రయత్నం చేస్తారని ఆశించాలి.

సాహిత్య విమర్శ పదాల డిక్షనరీ
తెలుగు-తెలుగు, తెలుగు-ఇంగ్లీషు, ఇంగ్లీషు-తెలుగు
ఎస్.ఎస్.నళిని
పేజీలు: 224, వెల: 75/-,ప్రతులకు: నవోదయా బుక్ హౌస్, ఆర్య సమాజ మందిరం ఎదురు సందులో, కాచీగూడ చౌరస్తా దగ్గర, హైదరాబాదు.

సినిమా కబుర్లు

స్టార్ అవుతానని కల కనలేదు

అక్షయ్‌కుమార్ నటించిన తాజా చిత్రం 'చాందినీ చౌక్ టు చైనా' ఈనెల 16న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆయనతో కాసేపు...

ఢిల్లీలోని చాందినీ చౌక్‌లో షూటింగ్ ఎలాంటి అనుభూతి మిగిల్చింది?

షూటింగ్ సమయంలో చాందినీ చౌక్‌లోని పరంతవాలి అనే గల్లీలో ఉన్నాను. నేను పెరిగిన ప్రాంతంలోని జనాలతో మాట్లాడుతుంటే ఇంట్లో ఉన్నట్టే ఉంది. చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయి. అలనాటి కొన్ని అనుభూతులను మళ్ళీ ఓసారి మననం చేసుకున్నాను.

జనాల్లో షూటింగ్ చేయడం కష్టమనిపించలేదా?

సందులన్నీ ఇరుకుగా... జనాలతో నిండిపోయినా మావాళ్ళు షూటింగ్‌కు ఆటంకం కలగకుండా చూసుకున్నారు. అక్కడివారు చక్కని సహకారం అందించారు.

మీరు యాక్టర్ కాకముందు ఏం చేశారు?

బ్యాంకాక్‌లో మార్షల్ ఆర్ట్ అభ్యసించాను. అప్పుడు ఓ చెఫ్ (వంటచేసేవాడు) నాతో పాటే ఉండేవాడు. అతన్ని చూసి కష్టపడి పని చేయడం నేర్చుకున్నాను. అతని ప్రభావం నాపై చాలా ఉంది. కష్టాలొచ్చినప్పుడు కృంగిపోకుండా ఎలా ధైర్యంగా ఉండాలో అలవాటు చేసుకున్నాను. ఇది మనలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుంది. ఈ శిక్షణ పూర్తికాగానే ఇండియా వచ్చాను. బాలీవుడ్ స్టార్ అవుతానని కల కూడా కనలేదు. ప్రతి ఒక్కరిలో నటుడు ఉంటాడు. కాకపోతే అదృష్టంకొద్దీ నాలోని నటుడు బైటకొచ్చాడు.

'చాందనీ చౌక్ టు చైనా' గురించి చెప్పండి?

కొంత యాక్షన్ పార్ట్ ఉన్నా... సినిమా ఆద్యంతం వినోదభరితంగా సాగుతుంది. మార్షల్ ఆర్ట్ శిక్షణ లో నేర్చుకున్నది ఇందులో ఉపయోగపడింది. ఆద్యంతం కుంగ్‌ఫూ నేపథ్యంలో తీసిన మొదటి భారతీయ చిత్రమిది. సినిమా అందరికీ నచ్చుతుందన్న నమ్మకం ఉంది.

స్క్రిప్ట్‌లో మీ సహకారం ఎంతవరకు ఉంది?

చాలా పరిమితం. నా అనుభవాలు కొన్ని ఉంటాయి.

గజిని గురించి గజిని



సూర్య నటించిన 'గజిని' చిత్రాన్ని అమీర్‌ఖాన్ హీరోగా మురుగదాస్ దర్శకత్వంలో హిందీలో రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం అంతే భారీ కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులను నెలకొల్పుతోంది. మాతృక కథానాయకుడు సూర్య తాజా 'గజిని' అమీర్‌ఖాన్ గురించి మాట్లాడుతూ...

'నా దృష్టిలో రీమేకే కాదు రీ టేక్ కూడా కష్టమే. రెండూ ఒకేలా ఉంటాయనుకోకూడదు. ఒక్కోసారి ఒరిజినల్ వెర్షన్ కన్నా బాగా వచ్చే అవకాశముంది. హిందీ 'గజిని' మొదలుపెట్టినప్పుడు నుంచీ... ఇది ఒరిజినల్‌కన్నా మిన్నగా వస్తుందన్న నమ్మకం ఉంది. సినిమా చూసిన తర్వాత ఆ నమ్మకం నిజమైంది. క్లైమాక్స్ మార్చి తీశారు. అది తమిళ వెర్షన్ కన్నా బెటర్‌గా వచ్చింది. అమీర్‌ఖాన్ అద్భుతంగా నటించారు. నా నటనతో ఆయన్ని పోల్చుకోలేను. నటనలో ఆయన ప్రొఫెసర్, నేను విద్యార్థిని. స్టూడెంట్ ఎప్పుడూ గురువుతో పోల్చుకోకూడదు. ఆయన ఇంతవరకూ రీమేక్ చిత్రంలో నటించలేదు. ఆయన నా పాత్ర పోషించడం గౌరవంగా భావిస్తాను. 'దిల్ చాహతా హై', 'రంగీలా' చిత్రాల్లో ఆయన నటనను స్ఫూర్తిగా పొందాను. 'గజిని' గెటప్ కోసం నాకంటే అమీరే ఎక్కువ కష్టపడ్డారు. ఈ వయసులో ఆ తరహా బాడీలాంగ్వేజ్ తీసుకురావడం చాలా కష్టం. అందులో సఫలమయ్యారు. తమిళ 'గజిని' కన్నా హిందీ 'గజిని' మిన్నగా ఉందని చాలామంది అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా దర్శకుడు మురుగదాస్‌కు హ్యాట్సాఫ్.

క్యాంపస్ చాట్

డా॥ వాడపల్లి శ్రీరామమూర్తి

స్టార్ట్

"వ్వాట్ ! ఏం చేస్తున్నావిక్కడ? ఎనీ ప్రాబ్లమ్" అడిగాడు. అటూ ఇటూ చూసింది. ఇందాక సీనియర్లు ఎవరూ అక్కడ లేరు. "అంటే ఫ్యాకల్టీని చూసి ఉడాయించారన్నమాట" అని నవ్వుకుని "నో సర్, నో ప్రాబ్లమ్" అంది. "అటూ ఇటూ చూస్తున్నావు? ఎనీ ప్రాబ్లమ్ విత్ ఎనీబడీ?" మళ్లీ అడిగాడు. "నాటెటాల్, థాంక్యూ సర్" అనగానే "వెల్‌కమ్" అనుకుంటూ అతను వెళ్లిపోగానే మళ్లీ పెన్నుతో కొలవడం ప్రారంభించింది. మళ్లీ సీనియర్లు ఎక్కడినుండి వచ్చారో గానీ వచ్చేశారు. "నేనేం చెప్పలేదండీ" అంది మౌనిక. "కంగారు పడకే బంగారు పాపా, మేం భయపడి పారిపోలేదు. అది ర్యాగింగ్‌లో ఒక భాగమే. అతను హౌసీ చేస్తున్నాడు, డాక్టర్ సుధీర్. ఇది నీ రియాక్షన్ ఎలా ఉంటుందోనని చిన్న టెస్టు. పాసయ్యావులే"

"అమ్మో! సీనియర్సే" అనగానే అటు చూసింది మౌనిక. మళ్లీ చూసేసరికి తన పక్కన ఇంతసేపూ ఉన్న ప్రవల్లిక, అనురాధ లేరు. అంతే! పై ప్రాణాలు పైనే పోయినట్టయింది. ఒక్కసారిగా గుండె ఆగిపోయింది. వాళ్లు దూరంగానే ఉన్నా తనవైపే వస్తున్నారు.

"వెనక్కి వెళ్లిపోతే? అమ్మో? పిలుస్తారేమో! గుండె దడదడ కొట్టుకుంటోంది. ముందుకడుగేస్తే? ఎంత ధైర్యం దీనికి అని మరికాస్త అల్లరి చేస్తారేమో! ఎలా?" అనుకుంటూ చేతిలో పుస్తకాలు అనుకోకుండా పడిపోయినట్టు కింద పడేసి మెల్లమెల్లగా ఏరుకుని సర్దుకుంటోంది.

"ఇంకెంతసేపు?" అన్నాడు వాళ్లలో ఒకడు గట్టిగా. వెంటనే లేచి నిలబడింది.

"ఆగేబడ్" అని ఒకడు అరిస్తే మరొకడు "లెఫ్ట్‌రైట్....లెఫ్ట్‌రైట్" అన్నాడు. చేసేదిలేక వాళ్లవైపు నాలుగడుగులేసింది. వాళ్లు దగ్గరకొచ్చి చిరునవ్వుతో చూస్తున్నారు.

"ఒరే! రమేషూ! సీనియర్స్ కనిపిస్తే ఏం చేసేవాడివిరా?" అని అడగ్గానే

"ముందు గౌరవంగా నమస్తే సార్ అనేవాడిన్సార్" అన్నాడు వినయంగా.

తననే అంటున్నారని అర్ధమైంది మౌనికకి.

"నమస్తే సార్... నమస్తే సార్" అని వడివడిగా నలుగురినీ పలుకరించింది.

"హాయ్! నమస్తే మేడమ్! మనదేవూరమ్మా" అన్నాడు సాగదీసి పలుకుతూ.

"చిత్రాడ, నియర్ కాకినాడ, నాన్నగారు తిమ్మాపురం మేఘవర్మ హాస్పిటల్ జంక్షన్‌లో బిజినెస్ అంది వినయంగా.

"కాకినాడ, తూగోజీ. అబ్బో" అని ఒకడనగానే,

"చిత్రాడ చిన్నదిరా... చిత్రంగా నవ్వెనురా" మరొకడు చేత్తో చెవి మూసుకుని పాట ప్రారంభించగానే 'యాహూ' అని మరొకడు అందుకున్నాడు. భయంతో మౌనిక చేతిలో పెన్ను కిందపడిపోయింది. కోపంగా చూశాడు త్రినాథ్.

"ఏంటమ్మా! ట్రిక్కా? ఇందాక పుస్తకాలు పడేశావు. ఇప్పుడు పెన్ను జారింది. అంటే నువ్వు భయపడి పోతున్నావని మేం అనుకోవాలా? మేం నిన్నేదో అల్లరి చేస్తున్నాం. వైడ్ రేంజ్‌లో ర్యాగింగ్ జరిగిపోతోందని బిల్డప్పా?" అన్నాడు అనిల్.

"అబ్బే కాదు సార్" అంది కాస్త బెరుకుగా.

"సరేలే నీ పేరేంటి?" అడగ్గానే "మౌనిక" అంది ముక్తసరిగా.

"సర్లే, చూడు మౌనీ! ఈ ట్రిక్కులు మన దగ్గర పని చెయ్యవు గానీ, మీ తూగోజీ వాళ్లు నమ్ముతారేమో వాళ్ల దగ్గర ప్రదర్శించు" అన్నాడు త్రినాథ్.

ఒంగి పెన్ను తీసుకోబోయింది మౌనిక.

"అమ్మమ్మా! మౌనికా ఎం.బి.బి.ఎస్ గారూ మీరు లేవకండి. అలాగే కూర్చోండి. మీరు లేవడం ఎవరైనా చూస్తే మేం మీ చేత గుంజీలు తీయిస్తున్నాం అనుకుంటారు. అదిగో ర్యాగింగ్ అంటారు. మీరు అలాగే కూర్చునే ఆ పెన్నుతో మీరు కూర్చున్న దగ్గర నుంచి ఈ డిపార్ట్‌మెంట్ చుట్టూ కొలుచుకుని రండి. కమాన్ స్టార్ట్" అన్నాడు అనిల్.

"మిగతావాళ్లు కాస్త దూరంగా నిలబడి చూస్తున్నారు. తప్పేట్టు లేదు" అనుకుంటూ పుస్తకాలు నేలమీద పెట్టి జరుపుకుంటూ పెన్నుతో నేల మీద కొలవడం మొదలుపెట్టింది. మోకాళ్లు నొప్పెడుతున్నాయి. మధ్య మధ్యలో చున్నీ సర్దుకుంటూ పుస్తకాలు ముందుకు తోసుకుంటూ సిన్సియర్‌గా కొలుస్తూ ముందుకు వెళ్తోంది.

"సార్, మా తూగోజీ సార్" అన్నాడు రమేష్.

"కైలాస గిరి కొలవమన్నానా? కె.జి.హెచ్ కొలవమన్నానా? అయినా మీ తూగోజీ అన్నారు కదా, వరండాతో సరిపెట్టుకో" అన్నాడు అనిల్.

"హమ్మయ్య" అనుకుంటూ తన పని చేసుకుపోతోంది మౌనిక. ఇంతలో ఎవరో వస్తున్న అడుగుల చప్పుడు వినపడి అటు చూసింది. ఫ్యాకల్టీలా వున్నాడు. ఏప్రాన్ వేసుకుని స్టెత్ మెడలో వేసుకుని పుస్తకం పట్టుకుని తలవొంచుకుని వస్తున్నాడు. వెంటనే మౌనిక లేచి నిలబడి "నమస్తే సార్" అంది.

అతను చూస్తూనే "వ్వాట్ ! ఏం చేస్తున్నావిక్కడ? ఎనీ ప్రాబ్లమ్" అడిగాడు. అటూ ఇటూ చూసింది. ఇందాక సీనియర్లు ఎవరూ అక్కడ లేరు. "అంటే ఫ్యాకల్టీని చూసి ఉడాయించారన్నమాట" అని నవ్వుకుని

"నో సర్, నో ప్రాబ్లమ్" అంది.

"అటూ ఇటూ చూస్తున్నావు? ఎనీ ప్రాబ్లమ్ విత్ ఎనీబడీ?" మళ్లీ అడిగాడు.

"నాటెటాల్, థాంక్యూ సర్" అనగానే

"వెల్‌కమ్" అనుకుంటూ అతను వెళ్లిపోగానే మళ్లీ పెన్నుతో కొలవడం ప్రారంభించింది. మళ్లీ సీనియర్లు ఎక్కడినుండి వచ్చారో గానీ వచ్చేశారు.

"నేనేం చెప్పలేదండీ" అంది మౌనిక.

"కంగారు పడకే బంగారు పాపా, మేం భయపడి పారిపోలేదు. అది ర్యాగింగ్‌లో ఒక భాగమే. అతను హౌసీ చేస్తున్నాడు, డాక్టర్ సుధీర్. ఇది నీ రియాక్షన్ ఎలా ఉంటుందోనని చిన్న టెస్టు. పాసయ్యావులే" ఇవ్వాళ్టి నుండి మనం ఫ్రెండ్స్.

"నాపేరు అనిల్ ఫైనలియర్, ఇతను రమేష్ సెకండియర్, త్రినాథ్ థర్డియర్, ముగ్గురం కలిసి ఎ.ఆర్.టి అంటే ఏంటీ ర్యాగింగ్ టీం. ర్యాగింగ్‌లో ఇంతకుముందు కాస్త అల్లరి వాళ్లుగా ముద్ర పడ్డవాళ్లని ఓ కంట కనిపెట్టడం. ఎప్పటికప్పుడు జూనియర్స్‌కి ఎవేర్‌నెస్ ఇవ్వడం. అవసరం అనిపించిన చోట ప్రిన్సిపల్ దృష్టిలో పెట్టడం ఈ టీమ్ పని. ఈ టీమ్ ప్రిన్సిపల్ కనుసన్నల్లో వుంటుంది" అన్నాడు అనిల్.

ఈ టీమ్‌లో ఫస్టియర్ నుంచి ఎవరైనా వుంటే బావుంటుందనీ, లేడీ రిప్రజెంటేటివ్ అయితే బెటర్ అని మన ప్రిన్సిపల్‌గారు అన్నారు. అందుకు వెతుకుతుంటే నువ్వు దొరికావు. అవునూ ఫ్యాకల్టీగా వచ్చినతనితో నువ్వు రిపోర్టు చెయ్యలేదేం" అడిగాడు త్రినాథ్.

తేలికగా, హాయిగా నవ్వింది మౌనిక. "శృతిమించనంతవకు ర్యాగింగ్ ఫేస్ చెయ్యడమే మంచిది. ముందు ముందు సీనియర్స్‌తో స్నేహం చెయ్యడానికి తోడ్పడుతుందన్నది నా వ్యక్తిగత అభిప్రాయం" అంది వస్తున్న సుధీర్‌ని చూస్తూ.

"ఈయన డాక్టర్ సుధీర్, హౌసీ చేస్తున్నారు" పరిచయం చేశాడు అనిల్.

సుధీర్ మాట్లాడుతూ "ఇవ్వాళ్టినుండి మీ ముగ్గురు కాదు మనం ఐదుగురం కలిసి పని చేస్తున్నాం స్మార్ట్" అన్నాడు.

వెంటనే అనిల్ "smart (స్మార్ట్) అంటే... సుధీర్, మౌనిక, అనిల్, రమేష్, త్రినాథ్" అన్నాడు.

సుధీర్ మళ్లీ "స్మార్ట్ అంటే సజెషన్స్, మోటివేషన్స్ బై యాంటీ ర్యాంగిగ్ టీం" అనగానే చాలా "బాగుంది సార్" అన్నారు త్రినాథ్, రమేష్.

"ఏమమ్మా ఈ టీం నీకు బాలేదా? మాట్లాడవేం" అడిగాడు సుధీర్.

"చాలా బాగుంది. smart అంటే నాకు మరో అర్థం స్ఫురించింది సార్" అంది.

"ఏంటది" అడిగారు వాళ్లు.

"smart అంటే మనం సింపుల్‌గా మొరాలిటీతో కూడిన ఎకౌంటబిలిటీ కలిగి ఉండాలి. అంతేకాదు రెస్పాన్సిబుల్‌గా తూగోజి, పగోజి అని కాక ట్రాన్సపరెన్సీ వుండాలి" అంది మౌనిక.

అందరూ "వెరీగుడ్" అనుకుంటూ చేతులు కలిపి ప్రిన్సిపల్ రూం వైపు కదిలారు.

రుచి 7 కప్స్



కావలసినవి

శనగపిండి - 1కప్పు, పంచదార - 2 1/2 కప్పులు, పాలు - 1కప్పు, పచ్చికొబ్బరి తురుము - 1 1/2 కప్పులు, నెయ్యి - 1కప్పు, జీడిపప్పు - 50 గ్రాములు, కిస్‌మిస్ - 50 గ్రాములు, ఇలాచి పొడి - కొద్దిగా

తయారు చేయు విధానం

శనగపిండిని బాండీలో వేసి కొద్దిగా వేయించుకోవాలి. అందులోనే పంచదార, పాలు, పచ్చికొబ్బరి తురుము, నెయ్యి వేసి బాగా కలియదిప్పుతుండాలి. స్టౌ సిమ్ లో పెట్టుకోవాలి. లేదంటే మాడిపోతుంది. ఇదంతా బాగా దగ్గరకు వచ్చేవరకు తిప్పుతుండాలి. అంతా ఒక దగ్గరకు వచ్చిన తర్వాత దానిలో వేయించుకున్న జీడిపప్పు, కిస్‌మిస్‌లు, ఇలాచిపొడి వేసి కలియతిప్పాలి. ముందుగానే నెయ్యి రాసి ఉంచుకున్న ప్లేట్లో దీనిని వంపుకొని అంతా సమానంగా చేసుకుని ఆరనివ్వాలి. పూర్తిగా ఆరకముందే చాకుతో ముక్కలుగా కట్ చేసుకుంటే ముక్కలు ఇరిగిపోకుండా బాగా వస్తాయి. ఇది నాలుగైదు రోజులు నిల్వ ఉంటుంది కూడా.

కొబ్బరి బూరెలు



కావలసినవి

బియ్యం - కేజీన్నర, బెల్లం - కేజీ, పచ్చి కొబ్బరి చిప్పలు -2, నూనె - వేయించడానికి సరిపడా

తయారు చేయు విధానం

బియ్యాన్ని మూడు గంటలు నానబెట్టి పిండి చేసుకోవాలి. కొబ్బరి చిప్పలను తురిమి ఉంచుకోవాలి. బెల్లాన్ని ముక్కలు చేసుకుని ఒక పెద్ద గిన్నెలో వేసుకుని చిన్న గ్లాసు నీళ్లు పోసుకుని స్టౌమీద పెట్టి పాకం పట్టుకోవాలి. తీగ పాకం వచ్చాక స్టౌపైనుండి దింపే ముందు తురిమి పెట్టుకున్న కొబ్బరిని వేసి కొద్దిగా ఉడికించుకోవాలి (అంటే కొబ్బరిలోని నీరు పోవాలి. లేదంటే బూరెలు పాడైపోతాయి). కొబ్బరిలోని నీరు ఇంకిపోయిన తర్వాత స్టౌమీదనుండి తీసి వెంటనే దానిలో బియ్యంపిండిని కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు లేకుండా బాగా కలతిప్పాలి.

బాండీలో నూనె పోసుకుని బాగా కాగాక అందులో రెడీ చేసుకున్న బూరెల పిండిని చిన్న ఉండలుగా చేసుకుని పాలిథిన్ పేపర్‌పై అరిసెల మాదిరిగా వత్తుకొని నూనెలో వేయించుకోవాలి. అంతే ఘుమఘుమలాడే బూరెలు రెడీ. ఇవి 10 రోజుల వరకు నిల్వ వుంటాయి.

జంతికలు



కావలసినవి

బియ్యం - కేజీ, మినపప్పు - 100 గ్రాములు, వాము - 20 గ్రాములు ఉప్పు - తగినంత, కారం - సరిపడా, నూనె - వేయించడానికి సరిపడా

తయారు చేయు విధానం

బియ్యం, మినపప్పును కలిపి పిండి పట్టించుకోవాలి. ఆ పిండిలో వాము, ఉప్పు, కారం వేసి కలిపి నీళ్లు పోసి ముద్దలా చేసుకోవాలి.

బాండీలో నూనె వేసి బాగా కాగనివ్వాలి. కలుపుకుని ఉంచిన ముద్దని చిన్న చిన్న ఉండలుగా అంటే చపాతీ ఉండలు కన్నా కొంచెం పెద్దగా చేసుకుని జంతికలు చేసే గిద్దలలో పెట్టి చిన్నగా చక్రాలుగా కాగిన నూనెలో వత్తుకోవాలి. వీటిని బంగారు రంగు వచ్చే వరకు వేయించుకోవాలి. కరకరలాడే జంతికలు రెడీ. వీటిని పిల్లలు ఇష్టంగా తింటారు.

సీత

చుక్కలు కలిపేస్తే పోలా...



కనిపించాయా...

హాలో ఫ్రెండ్స్... ఈ బొమ్మలో ఒక సింహం, మూడు కుందేళ్లు, ఒక పాము, ఒక కీటకం, నక్క దాగున్నాయి. అవి ఎక్కడున్నాయో కనిపెట్టాలి. అదీ చిటికెలో....

దారి కనిపెడదామా!



H	E	A	L	T	H	H	D	U	A	Q	Z
A	P	E	X	E	D	A	F	A	T	A	V
J	T	U	A	N	O	R	T	S	A	R	Y
S	K	A	Y	A	C	I	B	T	E	E	R
L	O	V	E	M	T	A	S	A	S	S	A
A	J	A	D	U	O	L	S	C	P	E	T
M	G	O	D	H	R	A	A	V	U	A	I
I	A	G	T	A	E	R	T	A	I	R	L
N	A	Q	A	H	A	P	A	D	P	C	I
A	W	O	M	A	N	A	M	S	L	H	M

పదాలు దొరికాయా?

హాలో పిడుగులూ... పక్కన కొన్ని పదాలు ఉన్నాయి కదా. అవే పదాలు పైన ఉన్న బాక్సులో కూడా ఉన్నాయి. కానీ అవి నిలువుగా, అడ్డంగా ఎలాగైనా ఉంటాయి. వాటిని కనిపెట్టి సున్నా చుట్టండి.

animal
astronaut
doctor
dog
health
human
love
military
pet
research
treat
woman

నేర్చుకుందామా...





దాగున్న వస్తువులెక్కడ?

హాయ్ నేస్తాలూ... పైనున్న బొమ్మలో కొన్ని వస్తువులు, దాగున్నాయి. అవేంటంటే... **టీవీ, అరటి పండు, చేప, పేపర్ క్లిప్, నత్త, పెన్సిల్, టూత్‌బ్రష్, గిన్నె, కుర్చీ, పక్షి,** వీటన్నింటిని గుర్తించి సున్నా చుట్టండి.

నేనెవరిని?

1. చల్లదనం కోసం నేను బురదనీళ్లలో దొర్లుతాను. నేనెవరిని? ....
2. చిన్నాపెద్దా అందరూ నా పాలను ఇష్టపడతారు. నేనెవరిని? ....
3. నా ద్వారా మీరు చలినుండి రక్షించబడతారు. నేనెవరిని? ....
4. అడవి మొత్తానికి నేనే రాజుని. నేనెవరిని? ....
5. శరీరం నిండా మచ్చలు, మెడ పొడవుగా ఉంటుంది. నేనెవరిని? ....
6. చెట్లమీదనే గెంతుతాను. నేనెవరిని? ....
7. పొద్దున్నే నా గొంతు విన్న తర్వాతే అందరూ లేస్తారు. నేనెవరిని? ....
8. నన్ను చూస్తే ముఖానికి మాస్క్ పెట్టుకున్నట్లుంటాను. నేనెవరిని? ....



పంది, ఆవు, జిరాఫీ, కోడి, కోతి, సింహం, అమెరికాలో నివసించే జంతువు (రాకూన్), గొర్రె

నేస్తాలూ ఇక్కడ కొన్ని జంతువులు తమకు సంబంధించిన ప్రశ్నలు అగుడుతున్నాయి. ప్రశ్నను బట్టి అదెవరో కనిపెట్టాలి. ఓకేనా?



Alligator ______	Gorilla ______
Bald Eagle ______	Horse ______
Cardinal ______	Penguin ______
Dog ______	Pig ______
Dolphin ______	Prairie Dog ______
Duck ______	Rooster ______
Elephant ______	Rabbit ______
Fish ______	Rhinoceros ______
Giraffe ______	Swan ______

జత చేద్దామా!

హాలో నేస్తాలూ... పైన బోలెడు జంతువులు, పక్షుల ఆకారాలు ఉన్నాయి. వాటిమీద నెంబర్లుకూడా ఉన్నాయి. కిందవున్న పేర్ల దగ్గర ఆ నంబర్లను వేయండి.

అష్టమూర్తి కథ

క్యూబా విప్లవం

అర్ధ శతాబ్ది ఉత్తేజం

పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెత మనకు సుపరిచితం. ఈ వర్ణనకు అచ్చంగా సరిపోయే అర్ధశతాబ్ది అద్భుతం క్యూబా. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు. అలాగే ప్రపంచంలో కమ్యూనిస్టు ఉద్యమం మొదట విజయం సాధించిన దేశాలన్ని పూర్వార్ధ గోళంలో అంటే తూర్పు భాగంలోనే వున్నాయి. పశ్చిమార్ధగోళంలో ఏర్పడిన తొలి సోషలిస్టు దేశం క్యూబా. అది కూడా అమెరికాకు అతిదగ్గరలో... అందుకే అది లాటిన్ అమెరికా అరుణ తార అయింది. 1959 జనవరి 8వ తేదీన ఏర్పడిన క్యూబా సోషలిస్టు రిపబ్లిక్ ఇప్పుడు యాభై ఏళ్లు జయప్రదంగా పూర్తి చేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకొంటున్నది. ప్రపంచమంతటా గల ప్రగతిశీల శక్తులు శాంతి కాముకులు సామ్రాజ్యవాద వ్యతిరేకులు క్యూబాకు జేజేలు పలుకుతున్నారు.

ఆ విప్లవాధినేత ప్రపంచానికే ఉత్తేజ ప్రదాత ఫిడెల్ కాస్ట్రోకు లాల్ సలాములు చెబుతున్నారు. ఆయన సహచరుడు అంతర్జాతీయ విప్లవ స్ఫూర్తికి చెరగని ప్రతీక అమరజీవి చే గువేరాకు విప్లవాంజలి సమర్పిస్తున్నారు. అదే కోవలో లాటిన్ అమెరికాలో ఇప్పుడు ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను నడుపుతున్న హ్యూగో చావేజ్ తదితరులను అభినందిస్తున్నారు.

ఇంత ప్రభావశీలమైన క్యూబా విప్లవ ప్రత్యేకత లేమిటి? ప్రపంచంలో అనేకానేక ప్రతికూల పరిణామాలు ఎదురు దెబ్బలు తగిలినా అది నిశ్చలంగా నిలవడానికి కారణాలేమిటి?

చే గువేరాతో కాస్ట్రో

తెలకపల్లి రవి

అమెరికా ఖండంలోని చిన్న ద్వీపం క్యూబాను క్రిస్టోఫర్ కొలంబస్ 1492లో కనుగొన్నాడు. స్పెయిన్ రాజు పెట్టుబడితో సాహసయాత్ర జరిపిన కొలంబస్ ఆ దీవిపై తమ రాజ్యాధిపత్యాన్ని స్థాపించాడు. స్పెయిన్ చక్రవర్తులు స్థానిక ప్రజల పట్ల పైశాచికంగా వ్యవహరించారు. అక్కడి ప్రజలను బానిసలను చేసుకుని బంగారు గనుల్లో పనిచేయించారు. ఇందుకు స్థానిక ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైతే నిర్బంధం, హత్యాకాండ సాగించారు

రెండు దశాబ్దాల్లోనే స్థానిక జనాభా తుడిచిపెట్టుకుపోయింది. అప్పటి నుంచి నాలుగు శతాబ్దాల వరకూ క్యూబాపై స్పానిష్ నియంతృత్వమే సాగింది. స్థానిక జనాభా అంతమై పోయింది గనక ఆఫ్రికా నుంచి నల్లజాతి బానిసలను పెద్ద ఎత్తున తీసుకొచ్చి ఘోరంగా పీడించి వెట్టిచాకిరీ చేయించుకున్నారు. బంగారు గనులతవ్వకం తర్వాత చెరకు పంటను ప్రధాన ఆదాయ వనరులుగా చేసుకున్నారు. ఇందుకోసం 1791-1840 మధ్య కాలంలో పదిలక్షల మందికి పైగా బానిసలను 'దిగుమతి' చేసుకున్నారు. దొంగలను నేరస్తులను కూడా తెచ్చుకున్నారు." ఎంతో తియ్యటి చక్కెర ఇలాటి అమానుషకాండకు కారణం కావడం విచిత్రమని చరిత్రకారులు వ్యాఖ్యానిస్తారు.

స్వాతంత్ర్యం కోసం క్యూబా జాతీయ వాదులు 19వ శతాబ్దంలో పోరాటం ప్రారంభించారు. ఆ విధంగా 1868-78 మధ్య జరిగిన పదేళ్ల మొదటి స్వాతంత్ర్య పోరాటం విజయం సాధించలేకపోయినా ఆ ప్రభావంతో 1886లో బానిసత్వాన్ని నిషేధించవలసి వచ్చింది. 1895-98 మధ్య రెండవ స్వాతంత్ర్య సంగ్రామం సాగింది. ఈ రెంటిలోనూ మొత్తం నాలుగు లక్షల మంది వరకూ క్యూబన్లు ప్రాణాలర్పించారు. కవి జోస్ మార్టి నాయకత్వంలో సాగిన రెండవ ప్రతిఘటనోద్యమం దేశానికి స్వాతంత్ర్యం సాధించింది. క్యూబన్ల పోరాటం విజయం సాధించనున్న తరుణంలో అమెరికా స్పెయిన్‌పై పోరాటానికి తోడ్పడుతున్నట్టు నటిస్తూ క్యూబాను తన అధీనంలోకి తెచ్చుకున్నది. క్యూబన్ల ప్రమేయం లేకుండా వారిపై సార్వభౌమాధిపత్యం అమెరికాకు కట్టబెడుతూ 1898 డిసెంబరు 10న స్పెయిన్ ఒడంబడిక చేసుకుంది. 1901లో అమెరికా ప్లాట్ సవరణ



తీసుకొచ్చింది. క్యూబాలో యధేచ్ఛగా జోక్యం చేసుకోవడానికి రాజ్యాంగ ముద్ర వేసుకున్నది. 1920 వరకూ చూస్తే మొత్తం నాలుగుసార్లు అమెరికా సైన్యం జోక్యం చేసుకున్నది. సైనిక నియంతలు అధికారం కైవశం చేసుకొని అమెరికా తొత్తులుగా వుంటూ దేశ ప్రజలపై నిరంకుశత్వం రుద్దుతూ పాలన సాగించేవారు. 1933లో కొద్ది కాలం పాటు ఒక ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడితే అమెరికా కూలదోసింది. దాని కనుసన్నలలో సైనికాధికారి ఫ్లుజనికా బాటిస్టా 1940లో ఆ ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని కూలదోసి అధికారం హస్తగతం చేసుకున్నాడు.

దేశ సంపదలను నిధులను బాటిస్టా ముఠా నిరంతరం అమెరికాకు తరలిస్తూ వచ్చింది. దేశాన్ని అప్పుల ఊబిలో దించింది. ఆయన సాగించిన మారణహోమంలో 20 వేల మంది పౌరులు, ప్రజా యోధులు హతులయ్యారు. ఆ నాటికి క్యూబా ఎగుమతుల్లో 89 శాతం, దిగుమతుల్లో 61 శాతం అమెరికా చేతుల్లోనే వుండేవి. చక్కెర పరిశ్రమ వగైరాలు,అన్ని రకాల గనులు అమెరికా పెట్టుబడిదారుల యాజమాన్యంలోనే నడిచేవి. తన వికృత విలాసాలకు అమెరికన్లు దాన్ని స్థావరంగా మార్చుకున్నారు. జూదం, వ్యభిచారం వంటి వాటిని బాగా ప్రోత్సహించారు. ఈ దుస్థితికి వ్యతిరేకంగా క్యూబన్లలో చైతన్యం రాజుకోసాగింది. కొన్ని ప్రజాస్వామిక పార్టీలు, సంస్థలు ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తుండేవి. ఫిడేల్ కాస్ట్రో నాయకత్వంలో సాహస యువజన బృందం ప్రారంభించిన పోరాటమే చివరకు క్యూబా విముక్తికి బాట వేసింది.

కాస్ట్రో తండ్రి ఒక భూస్వామి. మొదట్లో ఆయన మత పాఠశాలలో సంప్రదాయ విద్య చదువుకున్నాడు. విశ్వ విద్యాలయంలో చేరేనాటికి కూడా ఆయనకు పెద్ద రాజకీయ చైతన్యం లేదు. బాబాయి ఒకరు ఎన్నికల్లో పోటీ చేయడంతో ఆయన తరపున ప్రచారం చేసేందుకు కాస్ట్రో రాజకీయాలతో పరిచయం పెట్టుకున్నాడు. ఆ క్రమంలో ఆయన రాజకీయ పరిజ్ఞానం పెంపొందడంతో పోరాట మార్గం చేపట్టాడు. అప్పటికే క్యూబాలో కమ్యూనిస్టు పార్టీ వున్నా పెద్ద కదలిక వుండేది కాదు. కాస్ట్రోకు సిద్ధాంత పరిపక్వత లేదని వారు ఆయనను పెద్దగా పట్టించుకోలేదు. వారిని ఒప్పించడానికి కొంత కాలం ప్రయత్నించిన కాస్ట్రో తర్వాత స్వయంగానే మిత్రులను సమీకరించడం మొదలెట్టాడు. వారికి మొదట్లో స్పష్టమైన విప్లవ ప్రణాళిక లేదు. దేశానికి నిజమైన స్వాతంత్రాన్ని సార్వభౌమాధికారాన్ని సాధించాలని, దున్నేవాడికి భూమి పంచాలని వారు కోరుకున్నారు. ఇంకా దేశీయ పారిశ్రామికాభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, ప్రజాస్వామిక హక్కుల కల్పన వంటి కోర్కెలు లేవనెత్తారు. ఈ అజెండాతోనే 1953 జులై 26న కాస్ట్రో, ఆయన సోదరుడు రావుల్ కాస్ట్రో తదితరులు 82 మంది బాటిస్టాకు

తొలి అడుగులే తెలి వెలుగులు

"భూమి సమస్య,పారిశ్రామికీకరణ, నివాస గృహాలు, విద్య వైద్యం అనే ఆరు సమస్యలపై మేము తక్షణ ప్రాధాన్యతనిచ్చి కేంద్రీకరిస్తాము" అని క్యూబా విప్లవానంతరం కాస్ట్రో ప్రకటించాడు. అధికారం చేపట్టిన వెంటనే మందుల ధరలు దాదాపు 20 శాతం, కరెంటు రేట్లు 30 శాతం తగ్గించారు. వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో కనీస వేతనాలు పెంచారు. ఇళ్ల సమస్యను అతి ప్రధానమైందిగా గుర్తించి తక్షణ చర్యలు ప్రారంభించారు. మధ్య తరగతి, కార్మికులపై పన్నులు తగ్గించి ధనికులపై పెంచారు. బ్యాంకులను పరిశ్రమలను జాతీయం చేశారు. విద్య విధానాన్ని సంస్కరించడం మొదలెట్టారు. జాతీయ గృహ నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి పూరిపాకల స్థానంలో నివాస యోగ్యమైన ఇళ్ల నిర్మాణం చేపట్టారు.జనవరి నెలలోనే ఇందుకు సంబంధించి మొదటి ఉత్తర్వు వెలువడింది.అద్దెలు తగ్గించడంతో పాటు గృహ నిర్మాణాలపై నిర్దిష్ట మార్గదర్శకాలు విడుదలైనాయి (1972 నాటికే అంటే పన్నెండు ఏళ్లలోనే క్యూబాలో 72 శాతం మందికి స్వంతఇళ్లు ఏర్పడ్డాయి). వ్యవసాయ రంగంలోనూ మౌలిక మార్పులొచ్చాయి.స్వల్ప కాలంలోనే లక్షల ఎకరాల భూమి పంచిపెట్టారు. పట్టణాలకూ గ్రామాలకూ మధ్య తేడాలు తగ్గించే సంస్కరణలు మొదలైనాయి. అందులో భాగంగా గ్రామాల్లో గృహ నిర్మాణానికి హెచ్చు ప్రాధాన్యత నిచ్చారు. దాంతో వలసలు తగ్గి పట్టణాలు నగరాలపై వొత్తిడి లేకుండా పోయింది. ఈ భూప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సామ్రాజ్యవాద శక్తి అప్రకటిత యుద్ధాన్ని సాగిస్తున్నప్పటికీ క్యూబా మాత్రం సోషలిస్టు పంథాను విడనాడలేదు. ప్రత్యేక కాలంగా ప్రకటించిన గడ్డు దశలో కూడా ప్రజావసరాలపై సబ్సిడీలను ప్రభుత్వం తొలగించలేదు. అమెరికా ఆంక్షల వల్ల ప్రభావాన్ని చాలా వరకు అధిగమించినప్పటికీ ఇంకా పూర్తిగా సమస్యలు తొలగిపోలేదు. ఇందుకు క్యూబా చారిత్రిక నేపథ్యం, భౌగోళిక స్థితి, అంతర్జాతీయ బలాబలాలు కూడా చాల వరకు కారణం. అయినా లాటిన్ అమెరికా దేశాలలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత దాని పరిస్థితి చాలా మెరుగైంది.

ఆరోగ్యంలో ఆదర్శం

కోటి 10 లక్షల జనాభావున్న ఈ దేశం సాధించిన విజయాలు మహత్తరమైనవి. బ్రహ్మాండమైన అక్షరాస్యతా ఉద్యమాన్ని చేపట్టటం ద్వారా క్యూబాలోని సోషలిస్టు వ్యవస్థ నిరక్షరాస్యతను నిర్మూలించింది. ప్రపంచవ్యాప్తంగా ఉనికిలోవున్న అక్షరాస్యతా ప్రచారాందోళనలకు ఇది ఆదర్శంగా నిలచింది. క్యూబాను ఆదర్శంగా తీసుకుని అభ్యుదయ పథంలోకి అడుగుపెట్టిన మరో రెండు లాటిన్ అమెరికన్ దేశాలు కూడా నిరక్షరాస్యతను రూపుమాపాయి. 2005లో వెనిజులా, 2008లో బొలీవియాలు ఈ విజయాలను సాధించాయి.

క్యూబా చేపట్టిన ఆరోగ్య విధానం చాలాకాలంగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా వెలుగొందుతున్నది. ప్రతి లక్షమంది ప్రజలకు క్యూబాలో 591 మంది వైద్యులు ఉండగా అమెరికాలో 256 మంది ఉన్నారు. క్యూబాలో నెలకొన్న విస్తృతమైన ప్రజారోగ్య వ్యవస్థ కారణంగా శిశుమరణాల సంఖ్య బాగా తగ్గింది (2006లో ప్రతి వెయ్యిమంది శిశువులకు 5.3 మరణాలు సంభవించాయి). అమెరికాలోకన్నా సగటు ఆయుః ప్రమాణం (77.7 సంవత్సరాలు) ఎక్కువగా ఉన్నది. క్యూబా తన స్థూల దేశీయోత్పత్తిలో ఆరోగ్యానికి 6.3 శాతాన్ని, విద్యకు 7 శాతాన్ని వెచ్చిస్తున్నది.



భారతదేశం జిడిపీలో కేవలం ఒక శాతాన్ని మాత్రమే ఆరోగ్యం కోసం ఖర్చు చేస్తున్నది. క్యూబా అభివృద్ధి చేసిన విద్యావ్యవస్థ వర్ధమాన దేశాలకన్నా విభిన్నమైనది.

వ్యతిరేకంగా మంకాడా ఆయుధాగారంపై దాడి చేశారు. ముట్టడి గురించి ముందే తెలుసుకున్న బాటిస్టా అప్రమత్తమైనాడు. వారందరినీ బంధించారు. చాలామందిని దారుణంగా చంపేశారు..

మంకాడా ముట్టడి కేసులో కాస్ట్రోను న్యాయస్థానంలో హాజరు పరిచినప్పుడు 'చరిత్ర నా నిర్దోషిత్వాన్ని నిరూపిస్తుంది' (హిస్టరీ విల్ అబ్జాల్వ్ మి) అనే ప్రసిద్ధమైన ప్రసంగం చేశాడు. అది ఓటమి ప్రాంగణంలో విజయోత్సాహం కలిగించింది. నిజంగానే చరిత్రను కొత్త మలుపు తిప్పింది.ప్రభుత్వం ఎంతగా నిర్బంధ కాండ సాగిస్తున్నా ప్రజల నిరసన తీవ్ర రూపందాల్చింది. పదిహేనేళ్లు శిక్షపడిన కాస్ట్రోను ప్రభుత్వం 1955లో విడుదల చేయక తప్పలేదు.వెనువెంటనే ఆయన తన సహచరులతో కలసి మెక్సికోకు తరలిపోయాడు. విఖ్యాత విప్లవకారుడు చే గువేరాతోనూ పరిచయం కలిగింది. ఈ కలయిక అభేద్య విప్లవ మైత్రిగా మారింది. జులై 26 విప్లవం దేశంలో అనేక విప్లవ సంస్థల ఆవిర్భావానికి దారితీసింది.

1956 నవంబరు 24 రాత్రి కాస్ట్రో నాయకత్వాన 82 మంది విప్లవబృందం గ్రాన్మా అనే చిన్న పడవలో మెక్సికోలోని టక్స్ ఫాన్ రేవు నుంచి క్యూబా దిశగా బయిలుదేరింది. మార్గ మధ్యంలో భయానకమైన తుపాను రేగింది. అయినా తట్టుకుని డిసెంబరు2న క్యూబాలోని ఓరియంటే తీరాన్ని తాకింది. అక్కడ బాటిస్టా సైన్యాలు వారిని ముంచెత్తాయి. శాంటియాగాలో మొదట తిరుగుబాటు చేసి తర్వాత ఓరియంటే ప్రజలను సమీకరించాలని కాస్ట్రో వేసుకున్న ప్రణాళిక పారలేదు. చుట్టుముట్టిన బాటిస్టా సైనికులతో భీకర పోరాటం సాగింది. కాస్ట్రో, రావుల్, చేగువేరా వంటి ఇరవై మంది మాత్రమే తప్పించుకోగలిగారు. పడవ పగిలిపోయింది. ఆయుధాలు చేజారాయి. వారు మాత్రం ప్రాణాలతో బయటపడి ఓరియంటే రాష్ట్రంలోని సెర్రియ మస్త్రో పర్వత సానువుల్లోకి ప్రవాసం వెళ్ళిపోయారు. అసలు సమరం ప్రారంభమైంది. ఆ పర్వత ప్రాంతంలోని రైతులను, వ్యవసాయ కార్మికులను సమీకరించుకుంటూ చైతన్య పరుస్తూ కాస్ట్రో బృంద సభ్యులు బాటిస్టా కిరాయి సైనికులపై దాడులు సాగించారు. ఇది క్రమేణా గెరిల్లా ఉద్యమంగా పెంపొందింది. ప్రజల స్పందన భాగస్వామ్యం కూడా పెరిగాయి. ప్రజల పాత్రతోనే విప్లవాల విజయం సాధ్యమని గ్రహించారు. ప్రజల అండదండలతో 1958 చివరి నాటికి కాస్ట్రో సమగ్ర కార్యక్రమం తీసుకున్నాడు.

ఆఖరి ఘట్టం....

1959 జనవరి ఒకటి... క్యూబా చరిత్రలో నిజంగానే హ్యాపీన్యూ ఇయర్. ఆ రోజున ఫిడెల్ కాస్ట్రో, రావుల్ కాస్ట్రోల నాయకత్వాన విప్లవ సైన్యం శాంటియాగో డి క్యూబాపై విరుచుకుపడింది. అదే రోజు ఉదయాన చే గువేరా, క్యామిలో సియోన్ ఫ్యూజిస్‌ల నాయకత్వాన మరో దళం శాంటాక్లారా నగరాన్ని స్వాధీన పర్చుకుని రాజధాని హవానా దిశగా జైత్రయాత్ర సాగించింది. కార్మిక వర్గం ఇందుకు మద్దతుగా సమ్మె చేసింది. నిరంకుశ బాటిస్టా భయపడి పారిపోయాడు. ఆ సమయంలో కూడా అమెరికా ఈ మార్పును అడ్డుకోవడానికి తొత్తులను అడ్డం పెట్టుకుని విప్లవానికి వ్యతిరేకంగా కుట్రలు సాగించింది. అయితే కాస్ట్రోకు గ్రామీణ జనబాహుళ్యం మద్దతు వుండటంతో వారి ప్రయత్నాలన్నీ విఫలమై విప్లవం విజయం సాధించింది. 1959 జనవరికి క్యూబా విముక్త దేశంగా అవతరించింది. అమెరికా పెత్తనం అంతమైంది. అమెరికాతో సైనిక ఒప్పందాలను రద్దు చేసి దాని ఆస్తులను కూడా స్తంభింప చేయడం అన్నిటికన్నా గొప్ప సాహసోపేతమైన చర్య.

చెరుకు నరుకుతూ...



రావుల్ కాస్ట్రోతో...



క్యూబాతో సహా మొత్తం లాటిన్ అమెరికా దేశాలను తన పెరటి దొడ్డిగా భావించిన అమెరికా సామ్రాజ్యవాదులకు ఇవన్నీ మింగుడుపడలేదు. విప్లవ విజయం తర్వాత మూడు మాసాలకే అక్కడ ప్రభుత్వ మార్పు చేయాలని మార్చి 10న అమెరికా భద్రతా మండలి చర్చ చేసింది.కాని తోక ముడవక తప్పలేదు. 'కాస్ట్రోకు గొప్ప ప్రజా మద్దతు వుందని 1959 జూన్24న వాల్‌స్ట్రీట్ జర్నల్ రాసింది. 'విప్లవం పుచ్చకాయలాటిది. దాన్ని కోసేకొద్దీ మరింత ఎర్రబడుతుంది' అని క్యూబాలో ఆస్తులు కోల్పోయిన అమెరికా బడా వ్యాపారి ఒకరు వ్యాఖ్యానించారు. అప్పుడే పుట్టిన క్యూబా విప్లవ శిశువు పీక నులమడం ఎలాగని అమెరికా పథకాలు పన్నుతుంటే మరోవైపు ప్రథమ సోషలిస్టు దేశమైన సోవియట్ యూనియన్ దాన్ని ఆదరించింది. 1960 ఫిబ్రవరిలో భారీ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. క్యూబా ప్రధాన ఉత్పత్తి అయిన చక్కెర మాత్రమే తీసుకుంటూ దానికి అవసరమైన పెట్రోలు ఇతర సరుకులు అందజేయడానికి అంగీకరించింది. అయితే దానితో మరింత పరాభావం చెందిన అమెరికా క్యూబాతో మరెవరూ సంబంధం పెట్టుకోరాదంటూ అదే ఏడాది ఐరాసలో తీర్మానం చేయించింది. ఇవన్నీ తట్టుకుంటూ క్యూబా విప్లవ పథం కొనసాగించింది. 1961 ఏప్రిల్‌లో బే ఆఫ్ పిగ్స్(వరాహాఖాతం) లో కిరాయి మూకలతో అమెరికా దాడి చేసింది. క్యూబా సైనికులు ఎంతో సాహసంతో మూడు రోజులలోనే దాన్ని తిప్పికొట్టారు. ఏప్రిల్ 16న ఆ అమరవీరుల సంస్మరణ సభలో ప్రసంగించిన కాస్ట్రో తొలిసారిగా సోషలిస్టు సమాజ నిర్మాణ లక్ష్యాన్ని సుస్పష్టంగా ప్రకటించారు. 1962లో క్యూబాపై దాడి చేసేందుకు కెన్నెడీ ప్రభుత్వం రహస్యంగా క్షిపణులను అమర్చిందని తెలుసుకున్న సోవియట్ యూనియన్ తను కూడా అణ్వాయుధాలను తరలించింది. దాంతో అమెరికా కూడా వెనక్కు తగ్గక తప్పలేదు. ఈ ఘటన ప్రపంచాన్ని మూడవ యుద్ధం అంచులకు తీసుకెళ్లిందని అంటుంటారు.


మండేలాతో కాస్ట్రో

క్యూబా సోషలిస్టు పథంలో అనేక విజయాలు సాధించినా ప్రత్యేకించి విద్యా వైద్య రంగాలలో అంతర్జాతీయంగానే సాటిలేని స్థానమాక్రమించింది. వైద్యంలో సంపన్న దేశాలు కూడా దాని ప్రమాణాలను అందుకోలేవు. రాజకీయ చైతన్యంలో కాస్ట్రో అచంచలంగా నిలబడ్డాడు. చే గువేరా విప్లవ విజయానంతరం అనేక బాధ్యతలు నిర్వహించారు.అయితే ఇతర లాటిన్ అమెరికా దేశాలలో విప్లవాల విజయానికి తోడ్పడాలంటూ కాస్ట్రోను బలవంతంగా ఒప్పించి వెళ్లిపాయారు. తర్వాతి కాలంలో అమెరికా ఆయనను బలిగొన్నది. కాస్ట్రో నాయకత్వంలో క్యూబా దక్షిణాఫ్రికాలో నల్లజాతి ప్రజల విముక్తి పోరాటానికి అంగోలా, ఇథియోపియా వంటి చోట్ల పోరాడుతున్న ప్రగతిశీల శక్తులకు సైనికంగానూ రాజకీయంగానూ అండగా నిల్చింది. 30వేల మంది డాక్టర్లను పంపింది. కాస్ట్రో తమ పరిస్థితులకు అనుగుణమైన స్వతంత్ర పంథాతో అలీన దేశాల కూటమిలో కీలక పాత్ర వహిస్తూ వచ్చారు. భారత దేశంతో ప్రత్యేకించి ఇందిరాగాంధీ హయాంలో ఆయనకు చాలా సన్నిహిత సంబంధాలుండేవి. భారత కమ్యూనిస్టు ఉద్యమంతో సిపిఎంతో ఆయనకు మొదటి నుంచి సౌహార్ద్ర సంబంధాలున్నాయి అంతర్జాతీయ నేతగా ప్రతిష్ట గడించిన కాస్ట్రో నాటి సోవియట్‌కు లేదా చైనాకు మరే దేశానికి తోకగా వ్యవహరించలేదు. అవసరమైనప్పుడు వాటిని విమర్శించేందుకూ వెనుకాడలేదు. 1990లో సోవియట్‌లో గోర్బచేవ్ అధికారంలోకి వచ్చాక అనుసరించిన విధానాలతో ఆయన చాలా నిశితంగా విభేదించాడు. అంతేగాక దేశానికి ఆర్థికంగా ఒడుదుడుకులు రానున్నాయని ముందే పసిగట్టి ప్రజలను హెచ్చరించాడు. అప్పుడే "ప్రత్యేక పరిస్థితి" అని ప్రకటించి వున్న వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవడం మొదలెట్టింది. గతంలో విదేశీ శక్తుల కారణంగా కేవలం చక్కెరపై ఆధారపడిన నేపథ్యం, అమెరికా అమానుష ఆంక్షలు క్యూబాకు సమస్య తప్ప వెనకబాటు కాదు.అయితే గోర్బచేవ్ చెప్పినట్టు మౌలిక సిద్ధాంతాలను వదిలిపెట్టి అమెరికాకు లొంగిపోవడానికి క్యూబా అంగీకరించలేదు. "సోషలిజం లేదా మరణం" అని కాస్ట్రో చేసిన గర్జన ప్రపంచమంతా ప్రతిధ్వనించింది. ఈ దశలోనే భారత ప్రజానీకం డా॥ కీ.శే. హరికిషన్ సింగ్ సూర్జిత్ న్యాయకత్వంలో క్యూబాకు సంఘీభావంగా సామాగ్రి పంపింది.

విప్లవానికి ముందే 1957లోనే కాస్ట్రోను అంతమొందించేందుకు కుట్రలు పన్నిన అమెరికా తర్వాత సిఐఎ గూఢచారి సంస్థ ఆధ్వర్యంలో అరవై సార్లు ఆయనపై దారుణమైన హత్యా ప్రయత్నాలు చేసింది. వాటన్నిటినీ ఎదుర్కొని మృత్యుంజయుడుగా నిలబడిన స్ఫూర్తి ప్రదాత ఆయన. అమెరికాకు ఎదురులేని ఏకధ్రువ ప్రపంచమని అందరూ అంటుంటే పులి మీసాలతో ఆడుకున్నట్టు దానికి అంత దగ్గరలోనే వుండి సవాలు చేసిన సాహసి, ఆయన మరణించాడని ఎన్నిసార్లు కథలు వెలువడ్డాయో లెక్కేలేదు. వాటిని చూసి నవ్వుకుంటూ తన దేశ ప్రజలను ఉత్తేజపర్చేలా గంటల తరబడి ప్రసంగాలు చేయగల మేధావి ఆయన. వయోభారం, అనారోగ్యం కారణంగా ఇటీవలే పదవీ బాధ్యతలు విరమించి చికిత్స పొందుతూ పత్రికా రచనకు పరిమితమయ్యారు. సవాళ్లను తట్టుకుని పురోగమిస్తున్న తన దేశాన్ని చూసి గర్విస్తూ లాటిన్ అమెరికా దేశాలలో ప్రభవించిన ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను అభినందిస్తూ సార్థక జీవితం గడుపుతున్నారు. వెనిజులా అధినేత హ్యూగో చావెజ్ వంటివారంతా కాస్ట్రోను వైతాళికుడుగా పరిగణిస్తారు. అహరహం వేధించే అమెరికాను అడుగడుగునా ప్రతిఘటిస్తూ అర్థశతాబ్ది పాటు క్యూబాను విప్లవ పథంలో నడిపించిన కాస్ట్రో ప్రపంచంలోనే అతి ఎక్కువ కాలం పాలించిన మహానాయకుడు. సజీవంగా వున్న విప్లవమూర్తులలో అగ్రగణ్యుడు. కాస్ట్రో వైదొలగితే సోషలిజం నిలవలేదనే జోస్యాలను వమ్ము చేసి క్యూబా అచంచలంగా నిలబడిందంటే ఆయన వేసిన పునాదులు ఎంత బలమైనవో తెలుస్తుంది.

గెరిల్లా మహిళలతో కాస్ట్రో

క్రైమ్ కథ

రైల్లో జ్యోతిష్యుడు

యర్నాగుల సుధాకరరావు

హౌరా మెయిల్ ఫాస్టుగా దూసుకుపోతోంది. ఆర్డినరీ కంపార్టుమెంటులో జనాలు సరిపడా ఉన్నారు. వారిమధ్య చిలక జ్యోతిష్యుడు ఒకడు పెద్దగొంతుతో భవిషత్ చెబుతున్నాడు. అతడు కటక్‌లో ఎక్కి ఖరగ్‌పూర్‌లో దిగుతుంటాడు. మరో ట్రయిన్‌లో అటునుంచి ఇటు వచ్చేస్తాడు. అలా వందయాబై సంపాదనతో జీవనయాత్ర. ఇద్దరు యువకులలో ఒకడు చిల్లరఇచ్చి చెప్పమన్నాడు."అరే నీది చేయికాదు.పసిడి హస్తం. ఏమి పట్టుకున్నా అది బంగారమవుద్ది. ఇక నీకు సాదాసీదా బ్రతుకుఉండదు. నీకు శుభఘడియలు ఈక్షణంనుంచే దారి చూపుతాయి. నామాట జరగకపోతే ఎప్పుడూ ఈట్రయిన్లోపడి తిరుగుతుంటాను.అరే మై సచ్ బోల్తా. ఏమిచెయ్యిరా నీది" అని కిందపరిచిన తన సరంజామ సంచి లోకి ఎత్తుకుని ఒక మూల కూర్చుని బీడి వెలిగించుకున్నాడు. ఆయువకులు ఇద్దరు ఏమడిగినా మరి బదులీయలేదు.

ఆయువకులు పట్టువదలకుండా ప్రశ్నలు గుప్పించారు. అప్పుడు ఆజ్యోతిష్యుడు మీకు ఏమితెలియకుండా ఎలా ఉన్నారో ఇప్పుడు నాపరిస్థితి అంతే. నేను సంచిలోంచి తీసిన శక్తివంతమైన వస్తువులు తాకినపుడే నేనేమైనా చెప్పగలను. అవన్నీ జరిగితీరుతాయి. ఆపూజలు వలన ఇలా సంచారజీవితం అయిపోయింది. ఇక నేను చెప్పినట్టు జరుగుతుందో లేదో మీకు తెలుస్తుంది" చెప్పి రైలు ఆగితే దిగి మరో కంపార్టుమెంటు ఎక్కేశాడు.

ఇద్దరు యువకులకు మతిపోయినంత పనయ్యింది. బ్రతుకు దారి వెతుక్కుంటూ చాలాపనులు చేశారు. అందులో చిల్లరదొంగతనాలు కూడా చేశారు. ఏదీ కలిసి లేదు. ఇప్పుడు నీతిగా ఏదైనా పనిచేసుకుని బ్రతుకుదామని కలకత్తా బయల్దేరారు. జ్యోతిష్యుడు పట్టిందల్లా బంగారమవుతుందని చెప్పినందుకు ఇద్దరు ఏమిచేద్దాం అని ఆలోచనలోకి దిగి 'చివరిసారిగా ఒకసూట్‌కేస్ కొట్టేద్దాం. పదా ట్రయిన్ ఏదోస్టేషన్‌లో ఆగాక రిజర్వుడు కంపార్టుమెంటులో ఎక్కేసి నువ్వో సూట్‌కేసు నేనో సూట్‌కేసు పట్టుకుని ఖరగ్‌పూర్‌లో దిగిపోదాం. అక్కడకి ట్రయిన్ చేరేసరికి తెల్లవారుజాము మూడు అవుతుంది. ఎవరూ స్టేషన్ వదిలి ఊళ్లోకి వెళ్లలేరు. దారిదోపిడీగాళ్లు భయంతో స్టేషన్‌లోనే తెల్లారినవరకు ఉంటారు. మనం మరోదారిలో పోదాం" ఒకడు చెప్పగా మరొకడు విని అంతా ఓకే అన్నట్టు తలూపాడు.

ఖరగ్‌పూర్ స్టేషన్‌లో ట్రయిన్ ఆగింది. ఇద్దరు యువకులు చెరో సూట్‌కేసు పట్టుకుని హడావుడిగా రిజర్వుడు కంపార్టుమెంటు దిగేశారు. ప్లాట్‌ఫాం అంతా జనాలతో నిండిఉంది. మరోగంటాగి ఊళ్లోకి పోదాం అనేట్టుగా అంతా ఒకరకమైన విసుగుతో ఉన్నారు. వారిమధ్యనుంచి దూసుకుపోతుంటే ఎవరో తమ వెనుకనే ఫాలో అవుతున్నట్టుగా అనుమానం వచ్చింది. ఇద్దరు యువకులు నడకలో వేగం పెంచారు. స్టేషన్ వెనుకనుంచి రోడ్డుమీదకు వచ్చారు అక్కడ ఎవరో ఫాలో అవుతున్న అనుమానం నిజంచేస్తూ నలుగురు ఆపారు. ఆవెంటనే కిందకు పడదోసి పిడికిళ్లు బిగించారు.

"ఆసూట్‌కేసుల్లో ఏముంది?"

ఇద్దరు యువకులు బిక్కముఖాలు వేశారు. జవాబు చెప్పేలోగా ఆనలుగురు సూట్‌కేసులు ఎత్తిచూసి "ఇంతబరువుగా ఉన్నాయేంటిరా! ఏముందో మీకు తెలియదు. ఎలారా ఎత్తుకుపోతున్నారు?" అడుగుతూనే తెరిచే ప్రయత్నం చేశారు. ఇలా మీదకి వచ్చి దౌర్జన్యంగా సూట్‌కేసులు లాక్కుని కటువుగా ఉన్నారంటే వీళ్లు పోలీసులే అని యువకులు ఇద్దరు గ్రహించేశారు. మరి తప్పదన్నట్టుగా "సార్ అవి మావే. అనవసరంగా వెతుకుతున్నారు"ఇద్దరిలో ఒకడు నాన్నాడు.

"ఇందులో ఏముందో తెలిస్తే ఇద్దరు ఠారెత్తిపోతారు" చెప్పి తెరిచాడు ఆపోలీసుల్లో ఒకడు.

అప్పటికి ఒకసూట్‌కేసు ఊడివచ్చింది. తెరిచి చూసేసరికి అప్పటికే చీకట్లు పూర్తిగా తొలగిపోయినందున పలుచని ప్లాస్టిక్ కవర్ చుట్టబడిన రక్తసిక్తమైన శవఖండాలున్నాయి. ఇద్దరు యువకుల కళ్లుపెద్దవయ్యాయి. "బాప్‌రే ఈసూటుకేసులు మావి కావు" ఇద్దరూ కోరస్‌లా అరిచారు. రెండో సూట్‌కేసులో మరిన్ని ముక్కలున్నాయి. ఓయువతి ముక్కలుగా చూసి పోలీసులు అవాక్కయ్యారు. రెండు సూట్‌కేసులు తిరిగి మూసేసి ఇద్దరు యువకుల నెత్తికి ఎత్తేసి నడిపించుకుని ఠాణాకు తీసుకుపోయారు.

అప్పటికే ఠాణాలో ఒకడిని తీసుకుని వచ్చారు. వాడిని ట్రయిన్‌లో పట్టుకుని తెచ్చారు.అతడే హంతకుడు. జరిగినదాన్ని ఏది దాచకుండా చెప్పమన్నారు. తొలుత ఒప్పుకోలేదు. అప్పుడు హంతకుడుని వెంటాడి పట్టుకున్న ప్రయివేట్ డిటెక్టివ్ స్వరూప్ విషయానికి వచ్చాడు.

"గతనెలలో మోహినీపండా(39)ని ఎవరో కిడ్నాప్ చేశారు. ఆమె భర్త రణబీర్‌పండా (41)పోలీసులకు ఫిర్యాదుచేశాడు. పోలీసులు వెతికారు. ఈలోగా మోహినీని వెతికిపెట్టమని ఆమె తల్లితండ్రులు నన్ను కోరారు. నేను చాలా లోతుగా దర్యాప్తు చేశాను. ఆమె భర్త రణబీర్ పండా పైనే అనుమానం వచ్చింది. నిన్న సాయంత్రం ఒక అజ్ఞాతవ్యక్తి ఫోన్‌చేసి "హౌరా మెయిల్ బెర్తు నెంబర్ ఇచ్చి రెండు సూట్‌కేసుల్లో మోహినీ శవాన్ని తీసుకుని వెడుతున్నాడు కిరాయిహంతకుడు. ట్రయిన్‌లోంచి సూట్‌కేసులు విసిరేస్తాడు" అని చెప్పి పెట్టేశాడు. నేను రైల్వే పోలీసులను ఎలర్టు చేశాను. అప్పటికి నేను భువనేశ్వర్‌లో ఉన్నాను. హౌరా మెయిల్ రాగానే ఆ కంపార్టుమెంటు ఎక్కేసి బెర్తుకింద ఉన్న సూటుకేసుల్లో రెండింటిని కొద్దిసేపటిలో పసిగట్టాను. కానీ అక్కడ కూర్చున్నవారిలో ఎవరు హంతకుడో నిర్ధారణ చేసుకోలేక అలా అక్కడే ఉండి ప్రయాణించాను. ఆరెండు సూట్‌కేసులను పట్టుకుని వెడుతున్న ట్రయిన్‌లోంచి జార్చేప్రయత్నం చేసేవాడిని పట్టుకుందామని కాపుకాశాను. చూస్తుండగానే ఆ రిజర్వు కంపార్టుమెంటు మరింతమందితో నిండింది. ఖరగ్‌పూర్ వచ్చేసరికి ఈఇద్దరు యువకులు వచ్చి రెండు సూట్‌కేసులు పట్టుకుని పరుగెత్తారు. వీళ్లను నేను చిల్లరదొంగలు అని గుర్తించాను. అందుకే వెంటనే నావెనుకనే ఉన్న రైల్వేపోలీసుల దగ్గరకు వెళ్లి వారిద్దరిని పట్టుకోమని సైగలతో చెప్పాను. ఈలోగా అసలు హంతకుడు మీదిబెర్తుమీదనుంచి కిందకు దిగి కిటికీలోంచి పారిపోతున్నవారిని చూసి సన్నగా నవ్వుకున్నాడు. మరో ప్రయాణికుడు "సాబ్ మీ సూట్‌కేసులతో ఇద్దరు పారిపోతున్నారు అని చెబుతుంటే వారు నామనుష్యులే అని చెప్పాడు. వెంటనే పట్టుకున్నాను. బెర్తు దిగకుండా కుక్కినపేనులా ఉంటే దొరికేవాడుకాడు"

తెరిచి చూసేసరికి అప్పటికే చీకట్లు పూర్తిగా తొలగిపోయినందున పలుచని ప్లాస్టిక్ కవర్ చుట్టబడిన రక్తసిక్తమైన శవఖండాలున్నాయి. ఇద్దరు యువకుల కళ్లుపెద్దవయ్యాయి. "బాప్‌రే ఈసూటుకేసులు మావి కావు" ఇద్దరూ కోరస్‌లా అరిచారు. రెండో సూట్‌కేసులో మరిన్ని ముక్కలున్నాయి.

కిరాయిహంతకుడు నేరాన్ని ఒప్పుకున్నాడు "మోహినిని చంపింది నేనే. చంపించింది ఆమె భర్త రణబీర్, కారణం అతడికి ఆమెపై అనుమానం. నెలరోజులు చిత్రహింసలు పెట్టాడు. ఆమె మూడొంతులు చచ్చాక నాచే చంపించాడు.

ఆకేసు విన్నాక సూట్‌కేసులు దొంగిలించిన ఇద్దరు యువకులు గజగజలాడిపోయారు "సార్ మమ్మల్ని వదిలేయండి. ట్రయిన్ జ్యోతిష్యుడు మాచేయి గోల్డెన్‌హ్యాండు అని పదపదే చెప్పాడు. నిజమని సూటుకేసులు కాజేశాం" అని లబోదిబోమన్నారు.

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం:9390044031

ఇది ఏ బంధమో!

నేను ప్రస్తుతం ఎంబిబిఎస్ ఫస్ట్ ఇయర్ పూర్తి చేశాను. నేను ఇంటర్ చదివేటప్పుడు ఒక లెక్చరర్‌తో పరిచయం అయింది. తను నేను ఎంతో ఫ్రీగా ఉండేవాళ్లం. తనకు బట్టతల కారణంగా పెళ్లి కాలేదు. ఒకసారి తను పెళ్లిచూపులకు వెళ్తున్నానని చెప్పాడు. ఆల్ ది బెస్ట్ చెప్పాను. తన ఎంగేజ్‌మెంట్ తర్వాత ఒకరోజు రాత్రి ఫోన్ చేసి 'నీకు బాధగాఉందా!' అని అడిగాడు. బాగా ఏడుపొచ్చింది. 'నువ్వు ఎప్పుడైనా దగ్గరయ్యేలా ప్రవర్తించావా, ఇప్పుడు దూరం కావడానికి' అని చెప్పాను. తర్వాత తనతో సరిగా మాట్లాడలేదు. బాగా ఫీలయ్యాను. అసలు మా ఇద్దరి మధ్య సంబంధం ఏంటి? మీ సలహాపై నా జీవితం ఆధారపడి ఉంది.

రమ్య, నాగోల్.

ప్రేమను అర్థం చేసుకోడానికి మొదట మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం తెలియాలి. మిమ్మల్ని అర్థం చేసుకోవడం ఎంత ఎక్కువగా చేస్తారో, అంత ఎక్కువగా ఇతరులను అర్థం చేసుకోవడం ఎలాగో తెలుస్తుంది. అతను మిమ్మల్ని ప్రేమించడంలేదు. పెళ్లి చేసుకుంటానని అనలేదు. కాబట్టి పెళ్లయిన అతన్ని గురించి ఆలోచిస్తూ నీ చదువు నాశనం చేసుకుంటే ఎలా! నీవు బాధపడుతూ కూర్చుంటే నీ జీవితం నాశనం అవుతుంది. మీరు ప్రేమ సంబంధిత మనోభావాల పట్ల సరైన అవగాహన ఏర్పరచుకున్నట్లు లేదు. అందువల్లే నీ లక్ష్యాన్ని మర్చిపోతున్నావు. అతను చక్కగా పెళ్లి చేసుకుని ఆనందంగా ఉన్నాడు. కాబట్టి అతని గురించి ఆలోచించకుండా నీ స్నేహితులతో ఎక్కువ సమయం గడుపుతూ చదువు మీద దృష్టి పెట్టి పదిమందికీ ఉపయోగపడేలా గొప్ప డాక్టర్‌వి కావాలి. నీకు నువ్వే స్ఫూర్తి. ఎందుకంటే ఈ అనుభవం నుంచి పాఠం నేర్చుకుంటూ ముందడుగు వేయి. ఆ తర్వాత ఈ లక్షణాన్నే హాబీగా మార్చుకో! ఎంతో నిబద్ధతతో చదువుకో! నీకు తిరుగుండదు.

బోయ్ ఫ్రెండ్ లేడే!

నేను ఇంజనీరింగ్ చదువుతున్నాను. నేను చాలా పొట్టిగా ఐదడుగులు వుంటాను. దానికితోడు నల్లగా ఉంటాను. కాలేజీలో అమ్మాయిలు, అబ్బాయిలు నాతో కలివిడిగా ఉంటారు. కానీ నేను తక్కువగా మాట్లాడతాను. నా స్నేహితురాళ్లందరికీ బాయ్ ఫ్రెండ్స్ ఉన్నారు. నాకే లేరు. నా మీద నాకే అసహ్యంగా ఉంది. చాలా బాధగా ఉంది. సలహా ఇవ్వగలరు.

పల్లవి, విజయవాడ.

మనం ముందుగా ఎవరినైనా చూసినప్పుడు అందం, రూపురేఖలు గమనించి గౌరవిస్తాం. దాన్నిబట్టి వారికి చక్కటి ప్రవర్తన, మంచి అలవాట్లు, ప్రతిభ ఉన్నాయనుకుంటాం. కానీ చక్కని రూపం ఉన్నవాళ్లందరికీ మనకు నచ్చే గుణగణాలు వుండవని పరిచయం పెరిగినకొద్దీ అర్థమవుతుంది. అప్పుడు వారిపట్ల మన వైఖరి దృక్పథం మారిపోతాయికదా! అందుకే స్థిరంగా నిలిచే బంధాల్లో రూపురేఖల కంటే వ్యక్తిత్వానికే ఎక్కువ ప్రాధాన్యమిస్తాం. మీతో అందరూ కలివిడిగా ఉంటారంటున్నారు. ఇది చాలు. మీమీద నమ్మకాన్ని కల్గించుకోండి. బాగా చదవండి. అందరూ మీతో మరింత బాగా ఉంటారు. బాయ్ ఫ్రెండ్స్ అనేవారు ఈ రోజు ఉంటారు, రేపు పోతారు. నాలెడ్జ్ అనేది జీవితాంతం ఉంటుంది. అది నేర్చుకొనే అవకాశం కాలేజీలోనే. కాబట్టి అనవసరంగా ఆలోచించకుండా మీరు మార్చలేని మీ ఎత్తు, రంగు వంటి విషయాల గురించి బాధపడకండి. మానసికంగా మరింత ఉన్నత వ్యక్తిత్వం పెంచుకోడానికి కృషి చేయండి.

నత్తితో చస్తున్నా

నా వయసు 26 సంవత్సరాలు. నాకు నత్తి. చిన్న వయస్సులో మా యింటి పక్కన ఒక అబ్బాయిని వెక్కిరిస్తూ అతనిలా మాట్లాడేవాడిని. అలా నాకు నత్తి వచ్చింది. ఇప్పటికీ అలాగే ఉంది. పేరు కూడా సరిగా చెప్పలేను. ఇప్పుడు నేను డిగ్రీ చదువుతున్నాను. పై చదువులకు వెళ్లలేకపోతున్నాను. నా సమస్యకు సరైన పరిష్కారం చూపించగలరు. నాకు నత్తి ఇలాగే ఉంటే నేను ఆత్మహత్య చేసుకుని చనిపోవాలనిపిస్తోంది.

జగ్గు, నందలూరు.

నత్తి అనుకరించడం వల్ల, వెక్కిరించడం వల్ల, సడన్‌గా భయపడటం వల్ల వస్తుంది. దానికే ఆత్మహత్య చేసుకోవాలనుకుంటే ఈ సమాజంలో ప్రతి వ్యక్తి ఆత్మహత్య చేసుకోవాలి. ప్రతి దానికి ఆత్మహత్య పరిష్కారం కాదు. ప్రతి రోజు ఒక్కరైనా కొత్తవారితో మాట్లాడుతూ ఉండండి. వారికి మీరు ఎలా మాట్లాడుతారు, ఎలా ప్రవర్తిస్తారో తెలియవు కాబట్టి భయపడకండి. మీలోనే దాగున్న అద్భుత శక్తిని బయటకు తెచ్చేందుకు వ్యూహాత్మకతను ఉపయోగించండి. ప్రతి ఒక్కరితో చాలా చక్కగా మాట్లాడుతున్నట్లు పదేపదే ఊహించుకోండి. కొంతకాలానికి చక్కగా మీరు అనుకున్నవిధంగా మాట్లాడగలరు. స్పీచ్ థెరపిస్ట్‌ను లేదా కౌన్సెలింగ్ సైకాలజిస్టును కలవండి.

చేతిరాత బాగుపడాలంటే...

నేను ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాను. నా రైటింగ్ బాగానే ఉంటుంది. నేను బాగానే చదువుతాను. కానీ నా రైటింగ్ వల్ల ఎగ్జామ్స్‌లో మార్కులు తక్కువగా వస్తున్నాయి. దయచేసి నా రైటింగ్ స్పీడ్ అవ్వడానికి సరైన సలహా ఇవ్వండి?

రాజీ, కర్నూల్.

తక్కువగా రాయటం, నెమ్మదిగా రాయటం అలవాటు ఉన్న వ్యక్తులు కాసేపు రాయగానే చేతులు పట్టేయటం, భుజాలు, వీపు నొప్పి పుట్టటం వంటి ఇబ్బందులకు గురవుతారు.. పరీక్షల్లో మీకిచ్చిన 3 గంటల వ్యవధిలో ప్రశ్నా పత్రాన్ని పూర్తిగా రాయవలసి ఉంటుంది. టైమ్ సెన్సును దృష్టిలో ఉంచుకుని రైటింగ్‌ని ప్రాక్టీస్ చేయండి. రోజూ క్రమం తప్పకుండా టైం పెట్టుకుని రాయడం అలవాటు చేసుకోవడం ద్వారా మీ రైటింగ్ స్పీడ్‌ను పెంచుకోవచ్చు. కథలను చూసి స్పీడ్‌గా రాయడం ప్రాక్టీసు చేయండి. మీ ప్రయత్నమే మిమ్మల్ని స్పీడ్‌గా రాసేలా చేస్తుంది.



చూద్దామా


భూకంప ప్రదేశంలో...

స్కూల్ పిల్లాడితో రచయిత

చైనాలో ఒకరోజు ...

వి.శ్రీనివాసరావు

డిసెంబర్ 5, శుక్రవారం చైనాలోని సిచువాన్ రాష్ట్ర రాజధాని చెన్‌గ్డులోని హోటల్ జిన్‌జియాంగ్ నుండి ఉదయం ఎనిమిదిన్నరకే తయారై బయలు దేరాం. పోతున్నది అత్యంత విషాదకరమైన ప్రాంతానికి. 2008 మేలో ఇదే రాష్ట్రంలోని డిజియాంగ్యాన్ పట్టణం భయంకరమైన భూకంపానికి గురైంది. పైగా ప్రతిష్టాత్మకమైన ఒలంపిక్స్‌కు మూడు నెలల ముందు ఇలా జరగడం వారికి మరింత ఇబ్బందికరమైన సందర్భం. బెచువా, వాంఛువా అనే కాలనీలు ఇందులో బాగా దెబ్బతిన్నాయి. ఇది అత్యంత పురాతన పట్టణం. రెండువేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఊహించని ఈ విషాదంలో వేలాది మంది చనిపోయారు. 19000 మంది పసిపిల్లలు చనిపోవడం విషాదంలోకెల్లా పెద్ద విషాదం. ఏడు స్కూలు భవనాలు కూలి దాదాపు 4300 చనిపోయారు. కోటి యాభైలక్షల జనాభా ఉండే ఈ ప్రాంతంలో 50లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇంత పెద్ద విపత్తు నుండి వారు అతి త్వరలోనే కోలుకున్నారు. సాధారణ జీవితానికి అలవాటు పడుతున్నారు. వీరు ఇంత త్వరగా కోలుకోడానికి ప్రధానకారణాలు రెండు. ఒకటి: ఈ విపత్తును చైనా యావత్ సమాజం తమదిగా భావించి ఆదుకుంది. రెండు: ఇందులో కమ్యూనిస్టుపార్టీ కీలకపాత్ర వహించింది. సహాయ, పునరావాస కార్యక్రమాలన్నీ పార్టీ ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి. ప్రధానమంత్రి వెన్‌జియాబావో స్వయంగా సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. పదిహేనురోజులు ప్రత్యక్షంగా అక్కడే బాధితులకు మనోధైర్యం కల్పించారు. "ప్రపంచంలో ఇలా ఒక దేశ ప్రధాని స్వయంగా ప్రత్యక్షపాత్ర వహించి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించడం నేనెన్నడూ వినలేదు" ఈ మాటన్నది ఎవరో కాదు. చైనాలో ఉంటున్న ఒక భారతీయ డిప్లోమాట్.

సిపియం పొలిట్‌బ్యూరో సభ్యులు సీతారాం ఏచూరి నాయకత్వంలోని మా బృందం వారం రోజుల పాటు చైనాలో పర్యటించింది. చైనా కమ్యూనిస్టుపార్టీ ఆహ్వానం మేరకు మేమక్కడకు డిసెంబర్2కు చేరుకున్నాం. 8వ తేది రాత్రికి తిరిగి ఢిల్లీకి వచ్చాం. ఈ మధ్యలో బీజింగులో మూడురోజులు, సిచువాన్ రాష్ట్రంలో రెండురోజులు, హునాన్ రాష్ట్రంలో మరో రెండు రోజులు గడిపాం. అధికారిక కార్యక్రమాలు, రాజకీయ చర్చలతో పాటు కొన్ని ఆసక్తిదాయకమైన ప్రాంతాలను కూడా సందర్శించాం. అందులో సిచువాన్ రాష్ట్రం ఒకటి. మేమిక్కడకు రావడానికి ప్రధానకారణం భూకంప బాధితులను పరామర్శించి సహాయ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించి తెలుసుకోడానికి. బహుశా ప్రపంచంలో ఎక్కడా ఇంత వేగంగా, అద్భుతంగా, సమర్ధవంతంగా సహాయ, పునరావాస కార్యక్రమాలు జరగలేదేమోననిపిస్తుంది. ఇతరదేశాల సంగతి కాసేపు పక్కనపెట్టినా మనదేశంలో ఊహించలేం. ప్రమాదం జరిగిన వెంటనే భయోత్పాతానికిలోనయినా, వెంటనే తేరుకొని తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. తాత్కాలిక, శాశ్వత ఏర్పాట్లకు మధ్య మధ్యంతర ఏర్పాట్లు చేశారు. ఇప్పుడు బాధితులంతా అక్కడే ఉన్నారు. శాశ్వత పునరావాసం కోసం పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు నిర్మాణమవుతున్నాయి. రెండు లక్షల ఇళ్లు కొత్తగా

పొలాలను బంగారం కింద మార్చింది ఈ స్కీము. ఎవరైనా ఇక్కడ భూమి లీజుకి తీసుకోవచ్చు. అందులో వచ్చే ఆదాయంలో కొంతభాగం రైతుకి లీజురూపంలోను, మరికొంత గ్రామకమ్యూనిటీకి చెల్లించాలి. భూమిపై హక్కులన్నీ కమ్యూనిటీవే. రైతులంతా ఒక సహకార సంస్థగా ఏర్పడ్డారు. ఎవరైనా బయటవారు ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకొని నివసించాలంటే హెక్టార్‌కు 2500 యువాన్‌లు సహకార సంస్థకు (అంటే లక్ష డెబ్బైఐదువేలు రూపాయలు) చెల్లించాలి. ఇందులో అనేక మంది ఇక్కడ ఉండకుండానే రైతులకే పెట్టుబడులిచ్చి పనిచేయించుకొని కాంట్రాక్టు పద్ధతిలో ఉత్పత్తులు తీసుకుపోతుంటారు. కూరగాయలతోటలు, రకరకాల పూలచెట్లు, పండ్లతోటలతో ఈ ప్రాంతమంతా కళకళలాడుతోంది. మధ్యలో సరస్సులు, వాటిలో విహరించడానికి బోట్లు ఉన్నాయి. విహారులకు నాలుగు నక్షత్రాల హోటల్ కూడా ఉంది. అది కూడా కమ్యూనిటీ యాజమాన్యంలోనే ఉంది. దానిద్వారా వచ్చే ఆదాయంతో గ్రామాభివృద్ధి చేస్తున్నారు.

భూకంప ప్రదేశంలో పునర్నిర్మాణం



నిర్మిస్తున్నారు. మరో ఏడులక్షల ఇళ్లను పునర్నిర్మిస్తున్నారు. ప్రస్తుతం తాత్కాలిక షెడ్లతో కూడిన క్యాంపుల్లో ప్రజలు నివాసముంటున్నారు. ఇవి షెడ్లయినా మనదేశంలో శాశ్వత ఏర్పాట్ల కన్నా బావున్నాయి. ప్రజలకు ఏ లోటూ రాకుండా అన్ని ఏర్పాట్లు అక్కడున్నాయి. ఇలాంటి క్యాంపులు పెద్దవి16, చిన్నవి 200 వరకు ఉన్నాయి. మేం సందర్శించిన ఒక పెద్దక్యాంపులో దాదాపు 3800 కుటుంబాలు పునరావాసం పొందాయి. జపాన్ తరహాలో ఇళ్లు నిర్మించారు. అదంతా ఒక కాలనీ మాదిరి ఉంది. ప్రతి కుటుంబానికి ఇరవై చదరపు మీటర్ల చొప్పున కేటాయించారు. అక్కడే కామన్ కిచెన్, బట్టలు ఉతుక్కునేందుకు కామన్ దోబీఘాట్, కామన్ లేవట్రీ, బాత్‌రూమ్స్ ఉన్నాయి. డిపార్ట్‌మెంటల్ స్టోర్‌తో పాటు చిన్నచిన్న షాపులు కూడా వెలిశాయి. పోలీసుస్టేషన్, ఫైర్‌స్టేషన్, హాస్పటల్ ఉన్నాయి. పార్టీ కార్యాలయం కూడా ఉంది. ఇంతమంది ఇంతకాలంగా అక్కడ ఉంటున్నా ఒక్క క్రైమ్ కూడా రికార్డు కాకపోవడం గమనార్హం. ఇక్కడ మనం గమనించాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి. పునరావాసంలో అభివృద్ధి చెందిన ప్రాంతాలు ప్రత్యేక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా షాంఘై, బీజింగు, గ్వాంగ్‌ఝౌ వంటి ప్రాంతాల నుండి నిధులతో పాటు వలంటీర్లు వచ్చారు. వారే బాధ్యత తీసుకొని పునరావాస చర్యలు చేపట్టారు. మేం వెళ్లిన సమయంలో షాంఘై నుండి వచ్చిన 90 మంది వలంటీర్లు ఉన్నారు. వారంతా యూనివర్శిటీ విద్యార్థులు. వారిని అక్కడ పార్టీ పంపింది. వారంతా పదిమంది చొప్పున తొమ్మిది బ్యాచ్‌లుగా విడిపోయి పనిచేస్తున్నారు. వారి ప్రధాన విధి బాధితులకు మానసిక ధైర్యం కల్పించడం. సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల ద్వారా ఆహ్లాదం కల్పించడం, నిత్యం కౌన్సిలింగు చేయడం వారి విధుల్లో ముఖ్యమైన పని. ఈ క్యాంపుల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ కూడా ఉంది. వీటి ద్వారా ప్రకటనలు చేయడమే కాకుండా రెగ్యులర్‌గా వీనులవిందైన సంగీతం వినిపిస్తుంటారు. షాంఘై మున్సిపల్ ప్రభుత్వం సహాయకార్యక్రమాల కోసం 8బిలియన్ యువాన్‌లు (అంటే 56000కోట్ల రూపాయలు) పంపింది. ఆర్మీ కూడా సహాయక కార్యక్రమాల్లో ముఖ్యభూమిక పోషిస్తోంది. భూకంపం వచ్చిన వెంటనే మిలటరీ హెలికాప్టర్లు తరలించారు. 50వేల సైన్యం దిగింది. భూకంపంలో దెబ్బతిన్న ఏడు స్కూళ్లను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. అక్కడ కిండర్‌గార్డెన్ మొదలుకొని హైస్కూలు వరకు రెండువేల మంది ఉన్నారు. ఏ లోటూ లేకుండా అన్ని ఏర్పాట్లు అక్కడున్నాయి. ఆటలు, సంగీతం కూడా సాగుతున్నాయి. మధ్యాహ్నభోజనం, చిన్న పిల్లలకు విశ్రాంతికోసం మంచాలు కూడా ఏర్పాటు చేశారు. ఇందులో ఒక స్కూలుకు 105 సంవత్సరాల చరిత్ర ఉంది. మరల కొత్తభవనం నిర్మిస్తున్నారు. మరో సంవత్సరంలో అక్కడకు మారతామని వారు చెప్పారు. ఈ స్కూల్లో ప్రతి ఇరవై అయిదు మంది విద్యార్థులకు ఒక టీచర్ చొప్పున ఉన్నారు. ఈ పునర్నిర్మాణ కార్యక్రమమంతా ఒక అద్భుతమనే చెప్పాలి.

ప్రపంచంలో ఎక్కడా ఇంత వేగంగా, అద్భుతంగా, సమర్థవంతంగా సహాయ, పునరావాస కార్యక్రమాలు జరగలేదేమోననిపిస్తుంది. ఇతరదేశాల సంగతి కాసేపు పక్కనపెట్టినా మనదేశంలో ఊహించలేం. ప్రమాదం జరిగిన వెంటనే భయోత్పాతానికిలోనయినా, వెంటనే తేరుకొని తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. తాత్కాలిక, శాశ్వత ఏర్పాట్లకు మధ్య మధ్యంతర ఏర్పాట్లు చేశారు. ఇప్పుడు బాధితులంతా అక్కడే ఉన్నారు. శాశ్వత పునరావాసం కోసం పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు నిర్మాణమవుతున్నాయి.

పర్యావరణ గ్రామీణ విహారం

అక్కడ నుండి మేం నేరుగా శాన్‌షెంగ్సియాంగ్ అనే గ్రామానికి చేరుకున్నాం. అది చెంగ్డు పట్టణానికి ఆరున్నర కిలోమీటర్ల దూరంలో జిన్‌జియాంగ్ జిల్లాలో ఉంది. ఇది ఐదుగ్రామాల సముదాయం. గ్రామీణ టూరిజంలో భాగంగా దీన్ని అభివృద్ధి చేశారు. భూమ్మీద స్వర్గరాజ్యంగా దీనికి నామకరణం చేశారు. ఒకప్పుడు ఈ గ్రామాలన్నీ బాగా వెనుకబడినవి. ఎవరైనా తప్పు చేసిన అధికారులను శిక్ష కింద ఇక్కడకు పంపేవారు. అలాగే కష్టసాధ్యమైన పనుల నిర్వహణలో శిక్షణ ఇవ్వడానికి పార్టీ సభ్యుల్ని ఇక్కడకు డిప్యుటేషన్ మీద పంపేవారు. అయితే ఇప్పుడదంతా గతం. ఇక్కడకు రావడానికి ఎవరైనా సంతోషంగా ఉంటారు. సమీప పట్టణం నుండి నిత్యం ఇక్కడకు కూరగాయలు, పండ్లు, పూలు తీసుకుపోవడానికి వస్తుంటారు. అలా వ్యవసాయంతో టూరిజాన్ని లింకు చేయడం ద్వారా స్థానికరైతుల ఆదాయాలు ఊహించనంత పెరిగాయి. కుటుంబానికి సగటున సంవత్సరానికి ఇరవై వేల యువాన్ (లక్ష నలభైవేల రూపాయలు)ల వరకు ఆదాయం వస్తున్నట్లు వారు చెప్పారు. దీనికి ముందు వారి ఆదాయం 28000



పర్యావరణ పర్యాటక గ్రామం



భూకంప ప్రదేశంలో ఆడుకుంటున్న పిల్లలు

పర్యావరణ పర్యాటక ప్రదేశం



రూపాయలుండేది. (4000 యువాన్లు) అంటే వారి ఆదాయం ఐదురెట్లు పెరిగింది. ఈ ఐదు గ్రామాల సముదాయంలో 5600 కుటుంబాలు జీవిస్తున్నాయి. వచ్చీపోయే టూరిస్టులతో ఈప్రాంతమంతా సందడిసందడిగా ఉంది. దీన్ని ప్రస్తుతం 'ముగ్గురు మహర్షుల పూలవనం' అని కూడా పిలుస్తారట. మరో గ్రామానికి ఐదు 'సువర్ణ కుసుమాలు' అని పేరు పెట్టారు. ఇలా పూలను బట్టి, సీజన్‌ను బట్టి ఊళ్లకు ఆధునిక పేర్లు కూడా పెట్టారు.

ఇక్కడ భూమి ఎండల్లో రాయిలాగా, వర్షాకాలం చిత్తడిగా మారుతుంది. మామూలు పంటలు ఇక్కడ పండవు. అందుకే సంప్రదాయంగా పూలు పండించే అలవాటు వీరికి వచ్చింది. దాన్నే ఆధునీకరించి ఆదాయ వనరుగా మార్చింది ప్రభుత్వం. ఇందులో జిల్లాపార్టీ కీలకపాత్ర పోషించింది. పొలాలను బంగారం కింద మార్చింది ఈ స్కీము. ఎవరైనా ఇక్కడ భూమి లీజుకి తీసుకోవచ్చు. అందులో వచ్చే ఆదాయంలో కొంతభాగం రైతుకి లీజురూపంలోను, మరికొంత గ్రామకమ్యూనిటీకి చెల్లించాలి. భూమిపై హక్కులన్నీ కమ్యూనిటీవే. రైతులంతా ఒక సహకార సంస్థగా ఏర్పడ్డారు. ఎవరైనా బయటవారు ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకొని నివసించాలంటే హెక్టార్‌కు 2500 యువాన్‌లు సహకార సంస్థకు (అంటే లక్ష డెబ్బైఐదువేలు రూపాయలు) చెల్లించాలి. ఇందులో అనేక మంది ఇక్కడ ఉండకుండానే రైతులకే పెట్టుబడులిచ్చి పనిచేయించుకొని కాంట్రాక్టు పద్ధతిలో ఉత్పత్తులు తీసుకుపోతుంటారు. కూరగాయలతోటలు, రకరకాల పూలచెట్లు, పండ్లతోటలతో ఈ ప్రాంతమంతా కళకళలాడుతోంది. మధ్యలో సరస్సులు, వాటిలో విహరించడానికి బోట్లు ఉన్నాయి. విహారులకు నాలుగు నక్షత్రాల హోటల్ కూడా ఉంది. అది కూడా కమ్యూనిటీ యాజమాన్యంలోనే ఉంది. దానిద్వారా వచ్చే ఆదాయంతో గ్రామాభివృద్ధి చేస్తున్నారు. ఈ స్కీము 2003లో ఆరంభమై 2006కి పూర్తయింది. మొదట్లో రైతులు సందేహంతోనే ఒప్పుకున్నారు. ఒక మోస్తరు ప్రతిఘటన కూడా వచ్చిందని స్థానికపార్టీ నాయకులు చెప్పారు. కాని ఇప్పుడు వారు ఎంతో సంతోషంగా ఉన్నారు. దారిలో రోడ్డుమీద మోటార్‌సైకిళ్లు బారుతీరి ఉండటం గమనించాం. అవన్నీ పొలాల్లో పనిచేసుకుంటున్న రైతులవంటే ఆశ్చర్యం కలుగక మానదు. కేంద్ర టూరిజం శాఖ ఈ గ్రామానికి ఫోర్'ఏ' స్టేటస్ ఇచ్చింది. ఇక్కడ నుండి పూలు, పండ్లు, కూరగాయలు రోజూ ఎగుమతి అవుతుంటాయి. ఆ ఆదాయంతో పాటు టూరిజం ద్వారా వచ్చే ఆదాయం అదనం. తాజా కూరగాయల కొనుగోలు కోసం పట్టణం నుండి నేరుగా మధ్యతరగతి ప్రజలు వస్తుంటారు. దీన్ని ప్రస్తుతం ఆదర్శగ్రామంగా ప్రకటించారు. చైనా ఆధునికతకు ఇది దర్పణం పడుతుంది. తొమ్మిది గంటలపాటు సాగిన మా సందర్శన ఆధునిక చైనా రూపురేఖల్ని అర్థం చేసుకోడానికి తోడ్పడిందని చెప్పవచ్చు.

⌘



తలెత్తుకోలేకపోతున్నాం

మాది ఆర్థికంగా బాగా ఉన్న కుటుంబం. మేము కావాలనే పేదింటి అమ్మాయిని చేసుకున్నాం. ఆ అమ్మాయి మాతో బాగా కలిసి పోయింది. తనకు బాధ ఉన్నట్లు వాళ్ల పుట్టింటి వారితో గానీ, మాతో గానీ ఏనాడు చెప్పలేదు. కానీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిరసనాయిల్ పోసుకుని చచ్చిపోయింది. మేం వరకట్నం అడిగామనీ, ఇవ్వలేదని చంపామని కేసు బనాయించారు. మేం ఎటువంటి కష్టం పెట్టలేదు. మా గ్రహచారం వల్ల ఏ తప్పు చేయని మేము సమాజంలో దోషులుగా నిలబడ్డాము. కోర్టులో కేసు నడుస్తోంది. వాయిదాలకు తిరుగుతున్నాము. కేసులో శిక్ష పడుతుందేమోనని భయం. దయచేసి మీరే ఏదైనా సలహా ఇవ్వగలరు. ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న మా కుటుంబం నేడు ఆత్మహత్య చేసుకోవాలనేంత బాధతో ఉన్నాం. నలుగురిలో తలెత్తుకోలేకుండా ఉన్నాం. ఇప్పుడు మాకు పరిష్కారం ఏమైనా దొరుకుతుందా? తెలియజేయగలరు.

సోమయ్య, బాంసాయిగూడ.



జి.ఎల్. నరసింహారావు
హైకోర్టు న్యాయవాది,
9848994240

కేసు విచారణలో ఉండగానే సాక్షులు ఏమి చెప్పారు? ఎలా చెప్పారనేది చూడకుండా చెప్పడం భావ్యంకాదు. మీరు ఆర్థికంగా ఉన్నవారంటున్నారు. పేదింటి అమ్మాయిని చేసుకున్నామంటున్నారు. పైగా 304.బి లో మీరు కట్నం కోసమే అమ్మాయిని చంపారని రుజువు కావాలి. కష్టపెట్టినట్లు సాక్షులు చెబితే శిక్ష పడుతుంది. నిజంగా మీరు చేయనట్టయితే కోర్టులో మీకు న్యాయమే జరుగుతుంది. సాక్షులు విచారణలో చెప్పిన దానిని బట్టి మాత్రమే చెప్పగలం. పేపర్లు చూడకుండా చెప్పడం కుదరదు. ఎలాగూ న్యాయవాదిని పెట్టుకున్నారు. కావున కేసు విచారణ అయ్యేటట్లు చూడండి. ఫలితం ఇప్పుడే విశ్లేషించడం కుదరదు.

⌘

జావెద్

పరవశించు పరువమై...

పంటచేలు పావడగట్టి
ఇంటి తలుపు తట్టే రోజు
సంబరాల వెల్లువయ్యి
అంబరాన్నంటే రోజు
అదే అదే సంక్రాంతి పండుగ రోజు
కూచిపూడి నడకలా
కూనలమ్మ కులుకులా
కోనేటి సడిలా...
అరుదెంచు రోజు
అలరించు రోజు
అదే అదే సంక్రాంతి పండుగ రోజు
లేలేత గరికమీది హిమ బిందువులా
విరిసేటి పువ్వులపై తుంపరలా

పారే యేరులా
ఎగసే కెరటంలా
ప్రకృతి
సోయగములు
మదిని దోచేరోజు
అదే అదే
సంక్రాంతి
పండుగ రోజు
రంగవల్లుల
వైభవాలు
గంగిరెద్దుల
నాట్యాలు

నవధాన్యాల వంటకాలు
గాలి పటాల విన్యాసాలు
కనువిందు చేసేరోజు
అదే అదే సంక్రాంతి పండుగ రోజు
వెన్నెలరేయా... వేకువజాము
చలిగాలి గిలిగింతలూ... ప్రకృతి
కవ్వింతలు
పరవశించు పరువమై... జాలువారు
జలపాతమై
హృదయాన్ని మీటే రోజు... ఆనందాన్ని
పంచేరోజు
అదే అదే సంక్రాంతి పండుగరోజు ✠

కవిత్వమ్

గాలికి రాలే ఆకులు

శైలజామిత్ర

నువ్వు నాకు దూరమవుతున్నావా....? లేక
నేను నిన్ను దూరం చేసుకుంటున్నానా...?
అంతులేని ఆవేదనతో అలమటిస్తూ చిరుగాలిలా
సమస్యల ధాటిలో ఈదుతున్న నన్ను ఎప్పుడైనా
గమనించావా...?
నా ఊపిరిని ఊయలచేసి ఆడుకుంటూ
నువ్వెందుకు ఊగుతున్నావని నిలదీసి ప్రశ్నిస్తుంటే
ఏమి చెయ్యలేక నేలమీద గీచిన ఆధునిక
చిత్రంలా
కడిగేస్తే పోయే రంగుల మధ్య విలపిస్తున్న నన్ను
చూస్తున్నావా...?
కలవరపడుతున్న నా గుండెపై నీ అడుగులు
ఆనందాన్నిస్తున్న
మెలకువకు.... నిదురకూ ఏ మాత్రం
తేడా తెలియని నన్ను గూర్చి ఆలోచిస్తున్నావా...?
దారపు ఉండకు మొదటికొస నీవైతే... చివరి
కొస నేనే అంటున్న
వ్యాఖ్యానం లాంటి ఆకాశం వైపు చూస్తూ....
మాట్లాడలేక మౌనంగా వున్న నన్ను చూసి
నవ్వుతున్నావా?
నన్ను ప్రేమిస్తున్నావని తెలిసినా...
నిన్ను నాలోనే చూసుకుంటున్నానని వాదులాడే
నా అజ్ఞానాన్ని అర్థం చేసుకోలేకపోతున్నావా....?
కనురెప్ప కదలికకు కనుపాప ఏడుస్తుందని....
ఆ పాపను కాపాడుకోవాలనుకునే తాపత్రయంతో
కన్ను మూసి హాయిగా నిదురించలేని
నా అమాయకత్వాన్ని చూసి కన్నీళ్లు
పెట్టుకుంటున్నావా?
ఏది ఎలా వున్నా నీ ప్రత్యక్షంలో నన్ను నేను
కోల్పోతాను
తెలియనితనం నాకే తెలియకుండా తీసుకువెళ్లి

కాలం ఎరుగని నేను నాకే భారమైపోతున్నాను
తెరచివుంచిన నా ఖైదులో బంధించి
ప్రేమనే స్మరిస్తూ నా ఉనికే నామమాత్రంగా
దాచుకుంటున్నాను
నీ ఎదుట నిలిచిన రాత్రి నిశ్శబ్దంగా
నిలిచిపోతున్నపుడు
నా రూపం నేనే గుర్తించలేనట్లుగా
మారిపోవడంలో



ఆశ్చర్యమేమీ లేదనుకుంటున్నాను....
ఎన్ని ఎలా వున్నా.... ఏది ఎలా మారినా
నీవు నా నుండి దూరం కావనే నా ఆశ
నేను నిన్ను వదిలి ఉండకూడదనే నా అత్యాశ
నేడు నా స్మృతిలో నీవుంటే....
రేపు నీధ్యాసలో నేనుండలేనా అనేదే నా శ్వాస
ఏదీ...? ఒక్కసారి నా ముఖంలోకి చూడు
నాలో వున్నవన్నీ నీ పోలికలే... కదూ...!!
మబ్బులు కమ్ముకున్న వేళ నాహృదిలో
నువ్వే చిరుమొలకగా మొలకెత్తుతావు....
వర్షం కురిసేవేళ నాలో ఆలోచనై అవతరిస్తావు
వీచేగాలితో పాటు పరిమళం నన్ను అల్లుకున్న
వేళ నిన్నే ప్రాణంగా

అనుకుంటూ అల్లుకున్న ఆన చేతులు ముత్యాల
దండగా దర్శనమిస్తావు
ఒంటరిగా ఉన్నవేళ నాఊహల ఆకుల చాటున
దాగున్న
శబ్ద విహంగమై వచ్చి నన్నలరించే శతపత్రమై
కనిపిస్తావు
పూర్వ స్మృతుల కలయికలో కనబడే అస్పృశ్యుల
సవ్వడిని
సరిచేస్తున్న తరుణంలో భవిష్యత్ కల్పనా
చిత్రమై అవతరిస్తావు
ఇలా గాలికి రాలే ఆకుల్లా నా ఆలోచనలు
సాగిపోతున్నాయి...
నేలపై పగిలిన నా గుండె ముక్కలు....!!!
గాజు బీరువాలో మేమే నయం అంటున్న
మట్టిబొమ్మల పరిహాసాలు...
ఒక్కటేమిటి..?
ఎన్నో ఆవేదనలు... ఎన్నెన్నో ప్రతిధ్వనులు...!!
ఒకరికంకితమైన అంతరాత్మలో అగ్నిలా
అల్లుకున్న
అహంకారపు నీడలు...!!
అయినా ఈ బాధ తప్పదు...
రాలిపోతున్న ఈ జీవిత స్వప్నం త్వరపడక
తప్పదు
నన్ను నీవుగా.... నీవే నేనుగా
ముందుకెళుతూ వెనక్కి తిరగక తప్పదు....
అస్తమిస్తానని సూర్యుడు ఉదయించక మానడు
పువ్వు వాడిపోతుందని పూయడం మానదు...
ఆకు రాలిపోతానేమోనని పండిపోవడం
ఆగదు....
నీతో కలిసి బతకలేనని తెలిసినా
నా మనసు నిన్ను ప్రేమించకుండా వుండదు
మనం బతకకపోయినా....
మనమే జీవితమనుకునే బతుకులను
బతికించక తప్పదు....!!

✠



TRADITIONS and TRENDS
Prof.kethu viswanatha reddy
Rs:150/-, Pages:135,
For copies:
Prajasakti book house
H.no.1-1-187/1/2,
vivek nagar,
chikkadpally, Hyderabad.

OPERATING SYSTEMS
G. Ramu, A.Ravikiran.
windows XP
ms dos
windows 98
Rs:50/-, Pages:143,
For copies:
All popular book houses.



కొత్త పుస్తకాలు

దళిత సాధికారత



ప్రపంచంలో ఎక్కడైనా సామాజిక జీవనంలో ఏకోణంలోనుండి చూసినా ఏదో ఒక సమస్య గొంతెత్తి పిలుస్తోంది. ప్రాచీన కాలం నుండి ఈనాటి వరకు సమస్యల బహుళ్యం తప్పడంలేదు. అందులోనూ వ్యవస్థా నిర్మాణం సంక్లిష్టంగా ఉన్న భారత దేశంలో సమాజిక సమస్యల్లో జటిలత్వం ఎక్కువే. విచిత్రమేమిటంటే మనంతట మనమే రూపుదిద్దే సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంలో సమానహోదా, సమాన అవకాశాలు, సమైక్యత వంటి లక్షణాలు మరీచికల్లా అందకుండా పరుగులు తీస్తూ, ప్రజల్ని సమస్యల్లో ముంచెత్తుతున్నాయి.భారత రాజ్యాంగం 15వ అధికరణంలో కుల మతాదివివక్ష వద్దన్నాం. 17వ అధికరణంలో అస్పృశ్యత శిక్షార్హం అన్నాం. - ఇలా ఎన్నెన్నో మనకు మనమే చాలా వాగ్దానాలు చేసుకున్నాం. వీటిలో ఎక్కువ భాగం గాలికి కొట్టుకుపోతున్నాయి. బడుగు బతుకులు మరింత యాతన పాలవుతున్నాయి.

ఈ నేపథ్యంలో పరిస్థితుల్ని చక్కదిద్దడానికి తనదైన విలక్షణ కోణంలో దళిత సమస్యలను విశ్లేషించి "దళిత సాధికారత" అనే ఈ గ్రంథంలో పరిష్కార మార్గం చూపేందుకు తాళ్లూరి లాబన్ బాబు యత్నించారు. రచనలో నాలుగు ప్రధాన లక్షణాలు ప్రస్ఫుటమౌతాయి. అవి - నిబద్ధత, నైశిత్యం, మౌలికత, స్పష్టత. ఈ సమీక్షలో ఇవి అంతర్వాహినులుగా సాగుతాయి. లాబన్ బాబు లోగడ వెలువరించిన గ్రంథాల్లోనూ, ఈ గ్రంథంలోనూ చెప్పిన సంగతులు గమనిస్తే, దళిత సమస్యతో మమేకమైన సత్యం వెల్లడవుతుంది. ఒక తపనతో, ఒక ఆర్తితో రాసిన పుస్తకమిది. శ్రమ, పరిశోధన ప్రతి పంక్తిలోనూ కనిపిస్తుంది. ఇది సమాజిక శాస్త్రమని ఆయనే ప్రకటించారు.

దళిత సాధికారత
రచన : కాళ్ళూరి లాబన్ బాబు
పేజీలు : 106, వెల : 50/-,
ప్రతులకు : రచయిత 3-6-348, జనప్రియ కాలనీ, బహదూర్‌గూడ, ఎల్‌బినగర్, హైదరాబాద్.
అన్ని ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రాలు.

సాధారణంగా సమస్యాత్మక అంశాలపై రచనలు చేసేవారిని మూడు వర్గాలుగా విభజించవచ్చు. 1. సమస్యపై విస్తృత సమాచారం పొందుపరచి పరిష్కరించడం ముఖ్యమని ప్రభోదించుకునేవారు. 2. పరిష్కారం రచయిత చెబుతున్నారా లేదా అని పాఠకుల్ని అయోమయంలో పడేస్తూ గోడమీది పిల్లివాటంగా కలం కదిపేవారు. 3. తాము నమ్మే మార్గాన్ని నిర్భయంగా పాఠకుల ముందుంచేవారు. 'దళిత సాధికారత' పుస్తకం చదివిన ప్రతి పాఠకుడు లాబన్ బాబు నిస్సందేహంగా మూడో వర్గానికి చెందిన రచయిత అని నమ్ముతాడు. ఇది కత్తిమీద సాములాంటి రచన. పరిశీలనలోనే కాదు, అభివ్యక్తిలో సహితం నైశిత్యం పుట్టిపడుతుంది. ఎక్కడా రాజీపడలేదు. తన అభిప్రాయాలతో ఏకీభవించని వారుంటారని పూర్తిగా గ్రహించిన లాబన్ బాబు, దాపరికం లేకుండా వాటిని ప్రజలముందుంచారు. చర్చకు వదిలారు. మేధావులు వాటితో ఏకీభవించకపోతే జంకు లేకుండా చర్చించాలని ఆయన భావన. అప్పుడే భావమైన మార్గం సిద్ధమవుతుంది. 'మనకెందుకులే' అనే పలాయన వాదులను ఈ పుస్తకం తట్టి నోరు విప్పమని హెచ్చరిస్తుంది. అంబేద్కర్, గాంధీ, కాన్షీరామ్, మాయావతి, ఇలా ఎవరి గురించి చెప్పినా నైశిత్యముంది.

రచయితకు మౌలికమైన భావాలున్నాయి. అది మెచ్చదగింది. ఒక నిదర్శనం. కాల విభజన గమనించండి '1850-1950' శతాబ్దికి నవ నిర్మాణ శతాబ్దిగా, 1950-2050 శతాబ్దికి అభ్యుదయవాద శతాబ్దిగా పేర్కొనవచ్చు అంటారు. ఇది కొత్త ఆలోచన. దళిత సమస్యకు ఆయన చూపిన మార్గాలు, దళితుల కర్తవ్యాల వివరణ మౌలికమైనవే. వాటి నీతితో అందరూ ఏకీభవించనవసరం లేదు. గానీ తెలుసుకోవడం అవసరం.

అన్నిటి కంటే ముఖ్యంగా ఈ పుస్తకంలో అడుగడుగునా మనకు తేటతెల్లమయ్యేది స్పష్టత. ఎక్కడా ఊగిసలాట వుండదు. దళిత జాతి అనగా తాడిత పీడిత జాతి అనే స్పష్టమైన నిర్వచనంలో గ్రంథం ఆరంభిస్తారు. పోరాడటం కొనసాగించు, విజయం మీదే! మీరు శక్తి మంతులు కాగలరు! మీరు సాధికారత పొందగలరు! అనే పిలుపుతో గ్రంథానికి భరత వాక్యం పలుకుతారు. దళిత తత్వాన్ని, బిసిల పరిస్థితిని, దేశ ఆర్థిక స్వరూపాన్ని బహుజన విధాన్ని, సామాజిక న్యాయాన్ని, కుల వ్యవస్థను, సాధికారత లోతుపాతుల్ని గణాంకాలతో సహా విశ్లేషిస్తారు. దళిత యువత అధ్యయనం చేసి ఆచరణలో పెట్టి చూపిన వారిని స్పష్టంగా చెప్పారు. ఇది చరిత్ర, ఆర్థిక శాస్త్రం, సామాజిక శాస్త్రాంశాల సమాహారం. కేవలం పఠనం కోసం కాక మననం కోసం, మథనం కోసం ఉద్దేశించిన రచన ఇది. అలా చదివితే రచయిత లక్ష్యం నెరవేరుతుంది.

- గోవిందరాజు రామకృష్ణారావు





పత్రాలపై ప్రకృతి

రావి ఆకులను గ్రీటింగులుగా చేసి పండుగ శుభాకాంక్షలు చెప్తే ఎంత బావుంటుందో కదా. ఇవన్నీ అలా చేసినవే. మొదట ఆకులను శుభ్రం చేసి మనసులో అనుకున్న ఆకృతి గీసి రంగులద్దితే సరి. వీటిని మందపాటి చార్టుమీద అతికించేసి సంక్రాంతి శుభాకాంక్షలు రాసి ఆప్తులకు అందించడమే తరువాయి....





ఒకే పడవ

శివపురం శివరాత్రి తిరునాళ్లకు జిల్లాలోని కళాకారులంతా వచ్చి పోటీలో పాల్గొంటారు. ఆరాత్రి అత్యంత ప్రజాదరణ పొందిన ప్రదర్శనకు లక్షరూపాయల బహుమతితో పాటు సన్మానం కూడా ఉంటూ, ఎలాంటి పక్షపాతం లేకుండా, అనుభవమున్న ముగ్గురు సీనియర్ కళాకారులు విజేతలను ఎంపిక చేస్తారు. అందుకే తమ తమ సత్తా చాటుకోవడం కోసం ఎక్కడెక్కడి కళాకారులంతా అక్కడికి చేరుకుంటారు. ఎక్కువ మంది స్ర్కీనింగ్ టెస్ట్‌లోనే అర్హత కోల్పోతారు.

రెండు సినిమాల్లో నటించి, ప్రస్తుతం డబ్బు ఇస్తే తప్ప కాలికి గజ్జె కట్టని కోమలికూడా తన టాలెంట్ చూపించడం కోసం బయలు దేరింది. ఆమె బృందం కారులో ఏటి ఒడ్డు దాకా చేరుకుంది. పడవ తప్ప ఆవలి ఒడ్డుకు చేరేందుకు మరో మార్గం లేదు. అదే తిరునాళ్లలో తమ చిందు భాగవతం ప్రదర్శించేదుకు, పరమయ్య బృందం కూడా సరంజామాతో బస్సులో బయలు దేరింది.

ఏటిలో వుందొకటే పడవ. ఒడ్డుకు రాగానే కోమలి బృందం పడవలోకి ఎక్కింది. వారి వెంటే పరమయ్య బృందం ఎక్కబోయింది.

"ఆఁ ఆగండి, సినిమాల్లో నటిస్తూ, లక్షలాది రూపాయల పారితోషికం తీసుకుంటూ, కోట్లాది జనాన్ని మెప్పిస్తున్న నేనెక్కడ? వీధులెంట రేల పాటలు పాడుకుంటూ అణా, అన్నం అడుక్కునే మీరెక్కడ? నేనెక్కిన పడవ ఎక్కడానికి ఎంత ధైర్యం మీకుఁ?" అంది కోపంతో చిటపటలాడుతూ.

పరమయ్య బిక్కచచ్చి పోయాడు.

'ఎవరమైనా పొట్టకూటికోసమేనమ్మా చిందేసేది. మీరు మాకంటే గొప్పవారమనుకుంటే, ముందు మీరే వెళ్లండి' అని ఆగిపోయాడు.

కోమలి అవతలి ఒడ్డుకు చేరేసరికే ఆమె కోసం కారొచ్చి నిలబడ్డది. వెంటనే శివపురం చేరుకుంది. తిరిగొచ్చిన పడవలో పరమయ్య బృంద సభ్యులంతా ఎక్కి అవతల ఒడ్డుకు చేరుకుని, నడుచుకుంటూ శివపురం చేరారు. ప్ర్రూక్టీలో ఇరువురూ సెలక్టయ్యారు.

కోమలి గౌరీ కళ్యాణం, కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రారంభించింది. రాగం సాగదీస్తూ, వయొలిన్ కుయ్... కుయ్... మంటుండగా సుకుమారంగా నృత్యం చేసింది. చూస్తున్న జనం విసుగుపుట్టి, నచ్చక దిగిపొమ్మని ఒకటే కేకలు, అరుపులు. ఎలాగోలా ప్రదర్శన ముగించింది.

తర్వాత పరమయ్య బృందం మోహినీ- రుక్మాంగద ప్రదర్శించారు. జనం చేత హుషారుగా గంతులేయించారు. వారి మొరటు హాస్యానికి జనం విరగబడి నవ్వారు. విషాద సన్నివేశంలో కంటనీరు పెట్టుకున్నారు. మూడు గంటల పాటు నవరసాలు ప్రదర్శించగా జనం తమనితాము మరిచిపోయి ఆనందడోలికల్లో తేలి ఆడారు.

ప్రదర్శన ముగియడంతేనే, జనం కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి. సంతోషం పట్టలేని ప్రజలు వేదిక మీదకు పరిగెత్తుకొచ్చి వారిని కౌగలించుకోవడం, ఎత్తుకోవడం చేశారు. న్యాయనిర్ణేతలు ఉత్తమ ప్రదర్శనగా మోహినీ- రుక్మాంగదను ఎంపిక చేశారు. అదే వేదిక మీద వెంటనే వారికి లక్ష రూపాయల నగదు బహుమతితో పాటు ఘన సన్మానం కూడా జరిగింది. మిగతా ప్రదర్శనలిచ్చిన వారందరికీ వెయ్యి రూపాయలు దారి ఖర్చుల కింద అప్పజెప్పారు.

మరుసటి రోజు కోమలి, పరమయ్య తమతమ వాళ్లతో కలిసి కృష్ణానది ఒడ్డుకు చేరుకున్నారు. పడవ వచ్చి ఆగింది. 'మీరు శాస్త్రీయ కళాకారులు. సినిమాల్లో నటించిన వారు. ముందు మీరెక్కండి' అన్నాడు పరమయ్య కాస్త వ్యంగ్యంగా.

'నన్ను మన్నించండి. శాస్త్రీయ నృత్యం వచ్చునని, సినిమాల్లో నటించాననే గర్వంతో మిమ్మల్ని చులకనగా చూశాను. అగౌరవంగా మాట్లాడాను... వీధి కళాకారుల్లో కూడా గొప్పవారున్నారని నిరూపించారు. మీ కళకు మీ అభినయ కౌశలానికి శిరసు వంచి నమస్కరిస్తున్నాను. పదండి అందరం ఒకే పడవలో ప్రయాణిద్దాం' అంది పరమయ్యకు తన చేయందిస్తూ.

ఆమె సంస్కారానికి అందరూ ముగ్ధులయ్యారు.

- పుప్పాల కృష్ణమూర్తి